ajea.in
sakshitha.in
sakshithanews.com
epaper.sakshithanews.com
tejanews.com
tejanews.co.in

# సాక్షిత

తెలుగు దినపత్రిక

www.sakshithanews.com

ALL JOURNALISTS & EDITORS ASSOCIATION

సంపుటి : 9 సంచిక : 281 మేడ్చల్ ఎడిటర్ - బీరం తేజోమూర్తి శనివారం 6-12-2025 పేజీలు : 8 వెల : 5/-





## బెంగాల్‌పై కన్నేసిన కమలదళం

# మోడీ న్యూ స్ట్రాటజీ..!

## ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం!

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలపై బీజేపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. వచ్చే సంవత్సరం తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. రాజకీయంగా, సంఖ్యా పరంగా కూడా ఈ మూడు రాష్ట్రాలు.. ఉత్తరప్రదేశ్ తర్వాత స్థానంలో ఉన్నాయి. దీంతో ఈ మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీలకు.. జాతీయ పార్టీలుగా ఉన్న కాంగ్రెస్, బీజేపీకి కూడా ప్రాణప్రదంగా మారాయి. ఇక, ఆయా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. ఒక్క కేరళలో మాత్రమే కమ్యూనిస్టు ప్రభావం ఉంది. ఈ నేపథ్యంలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌ను బీజేపీ కీలకంగా భావిస్తోంది. తరచుగా ఆయా రాష్ట్రాలపై వ్యూహాలు మారుస్తూ .. రాజకీయంగా దూకుడు పెంచే విధంగా వ్యవహరిస్తోంది. తాజాగా ప్రధాన మంత్రినరేంద్ర మోడీ పశ్చిమ బెంగాల్ పై దృష్టి పెట్టా రు. ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలతో ఆయన భేటీ అయ్యారు. వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయ తీరాలను చేరుకునేందుకు ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా వ్యవహరించాలని ఆయన వారికి దిశానిర్దేశం చేశారు. ఏ చిన్న అవకాశాన్నీ వదులు కోవద్దని తేల్చి చెప్పారు. ముఖ్యంగా 2011లో కేవలం ముగ్గురితో మొదలైన ప్రస్థానం.. 2021 నాటికి 63కు చేరుకుంద న్నారు. ఇదే పరంపర కొనసాగాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా బెంగాల్ అధికార పక్ష(టీఎంసీ) నేతల ట్రాప్‌లో చిక్కుకోవద్దని సూచించారు. కాగా.. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఓటర్ల సమగ్ర రివిజన్ జరుగుతోంది. దీనికి కూడా బీజేపీ నాయకులు సహకరించా లని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడంతోపాటు.. రోహింగ్యా ముస్లింలు సహా.. ఇతర దేశాల నుంచి వచ్చిన చొరబాటు దార్లను జాబితాల నుంచితొలగించేలా బీజేపీ ఎంపీలు చర్యలు తీసుకోవాలని ప్రధాని ఆదేశించారు. ఓటు బ్యాంకు పెంచుకునేందుకు ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆంక్షలున్నప్పటికీ.. భారత్‌కు ఇంధన సరఫరా కొనసాగిస్తాం: పుతిన్



భారత పర్యటనలో ఉన్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పుతిన్ మాట్లాడుతూ.. అమెరికా లాంటి దేశాల నుంచి వాణిజ్య ఒత్తిడులు ఎదురైతున్నప్పటికీ .. భారత్- రష్యా మధ్య ఇంధన సరఫరా కొనసాగుతుందని స్పష్టం చేశారు. పశ్చిమ దేశాల నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగా కొంతకాలంగా చమురు దిగుమతులను భారత్ తగ్గించినప్పటికీ.. ఆ దేశాభివ ృద్ధికి సహకరించడం కోసం సరఫరాను పెంచేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గతేడాది భారత్-రష్యా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 12 శాతం పెరిగి.. రికార్డు సృష్టించిందని రష్యా అధ్యక్షుడు అన్నారు. ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో పెరుగుదల ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరుతుందని పుతిన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తరిస్తామని తెలిపారు. రష్యా దృష్టి పెట్టాల్సిన కీలక సవాళ్ల గురించి మోదీ తనతో చర్చించారని.. భారత్- యురేషియా ఆర్థిక సంఘం మధ్య స్వేచ్ఛా వాణిజ్య మండలాన్ని సృష్టించడం వంటి వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. అంతే కాకుండా భారత్-రష్యా క్రమంగా చెల్లింపుల కోసం తమ జాతీయ కరెన్సీలను ఉపయోగించే దిశగా కదులుతున్నాయని.. దాదాపు 96 శాతం వాణిజ్య చెల్లింపులు జాతీయ కరెన్సీలలోనే జరుగుతున్నాయన్నారు.

**ఉగ్రవాదంపై పోరుకు కలిసి నడుస్తాం: ప్రధాని మోదీ...** మీడియా సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై పోరుకు భారత్-రష్యా కలిసి నడుస్తాయన్నారు. ఇటీవల పహల్గాంలో జరిగిన దాడికి, గతేడాది రష్యా రాజధాని మాస్కోలోని క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లో జరిగిన దాడికి మూల కారణం ఉగ్రవాదమేనని అన్నారు. మానవత్వ విలువలపై చేస్తున్న ఈ ప్రత్యక్ష దాడులకు వ్యతిరేకంగా ఉగ్రవాదంపై పోరుకు ఇరుదేశాలు ఏకమైనట్లు తెలిపారు.

భారత్, రష్యా, యూఎన్, జీ20, బ్రిక్స్ వేదికలు సన్నిహిత సహకారాన్ని కలిగి ఉన్నాయని.. ఈ వేదికలన్నింటిలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సహకారాన్ని కొనసాగిస్తామన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయి: కేసీఆర్



బీఆర్ఎస్ పాలనలో గ్రామాలన్నీ ఆర్థిక వ్యవస్థలుగా వర్ధిల్లాయని మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవెల్లి, నర్సన్నపేట గ్రామాల నూతన సర్పంచులు, వార్డు మెంబర్లను కేసీఆర్ తన ఫాం హౌస్‌కు ఆహ్వానించారు. గ్రామస్థుల మద్దతుతో ఎన్నికైన సర్పంచులను శాలువాలతో సత్కరించి వారికి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా తన వద్దకు వచ్చిన గ్రామస్థులను గుర్తుపట్టి పేరు పేరునా పలకరించి, వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో వాతావరణం, మౌలిక వసతుల అందుబాటు, పండుతున్న పంటల పరిస్థితి గురించి పేరు పేరునా అడిగి తెలుసుకున్నారు.

## తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమిట్ కీలకపాత్ర: సోనియాగాంధీ



హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధిలో రైజింగ్ గ్లోబల్ సమిట్ కీలక పాత్ర పోషించనుందని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సోనియాగాంధీ సందేశం పంపిం చారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, ప్రణాళికల్లో భాగస్వాములు కావాలనుకునే వారికి ఈ సదస్సు వేదికగా నిలుస్తుం దన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టుల కు సమ ప్రాధాన్యం ఇచ్చేలా మూడంచెల వ్యూహంతో తెలంగాణ ముందుకు సాగుతోందని సోనియా తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణలోని మానవ, సహజ వనరులు, ప్రజల వ్యాపార, సాంకేతిక నైపుణ్యాలు, అంతర్జాతీయ ప్రతిభ అభివృద్ధికి సమ్మిట్ మరింత తోడ్పడుతుందని పేర్కొన్నారు.

ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ నిర్వహించనున్నందుకు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సోనియాగాంధీ అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి సీఎం చేస్తున్న కృషి విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొననున్న వారందరికి శుభాకాంక్షలు తెలిపారు.



## తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరితోనైనా కొట్లాడుతా..

# ఢిల్లీనైనా ఢీ కొడుతా!

## ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం రేవంత్

నర్సంపేట : తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా. ఎవరితోనైనా కొట్లాడుతా.. ఢిల్లీనైనా ఢీ కొడుతా! నిధులు తీసుకొస్తా. అడగాడనికి వెనుకాడను. రాకపోతే కొట్లాడటానికి అసలే భయపడను. రాష్ట్రానికి కావలసిన నిధులు, రావలసిన అనుమతుల కోసం ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి అడగడం ముఖ్యమంత్రిగా నా బాధ్యత. ఒకటికి వంద సార్లు తిరుగుతా. నాకు ఓపిక ఉంది. వయసుంది. విషయాన్ని వివరించే కనీస పరిజ్ఞానం నాకుంది. మీ ఆశీర్వాదం ఇలాగే ఉండాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి అన్నారు. కాకతీయ కాలం నుంచి ప్రపంచానికి పోరాట పంథాను చాటిచెప్పిన వరంగల్ గడ్డ, సమ్మక్క - సారలమ్మ, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, కృష్ణమాచార్యులు, కాళోజీ నారాయణ రావు, పీవీ నర్సింహరావు నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాయకత్వం వహించిన ప్రొ జయశంకర్ ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తిగా నిలుస్తారు. వారి స్ఫూర్తిగానే ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేటలో రూ. 532.24 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "నిరుపేదలు, దళిత, గిరిజన, ఆదివాసీ, మైనారిటీ పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుంది. అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన చదువులు అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తాతముత్తాల కాలం పది తరాలుగా వృత్తులు చేసుకుంటూ వచ్చినా బతుకులు మారలేదు. చదువొక్కటే మన బతుకుల్లో మార్పు తీసుకొస్తుంది. నిలబెడుతుంది. ప్రపంచంతో పోటీ పడేలా చేస్తుంది. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అనేక సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని.. ఒకవైపు రైతులు, మరోవైపు మహిళలు, ఇంకోవైపు యువత కోసం కార్యక్రమాలు చేపట్టింది. యువత కోసం ఉద్యోగ నియాకాలు చేపట్టాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది లోపే 61 వేల ఉద్యోగాలిచ్చాం. ఇంకా 40 వేల ఉద్యోగాలిచ్చే ప్రక్రియ మొదలవుతుంది. అభివృద్ధి పథంలో సాగాలంటే ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యునికేషన్ అత్యంత కీలకమని, ఆయా రంగాల్లో లక్ష్యాలను సాధించడానికి ఈ నెల 8, 9, తేదీల్లో ప్రపంచ స్థాయిలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నాం. హైదరాబాద్‌తో సమంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలి. పక్క రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలుంటే, తెలంగాణలో ఒక్కటి మాత్రమే ఉంది. పదేండ్లలో వీటి గురించి పట్టించుకోలేదు. కనీసం రోడ్లు వేయలేదు. డిసెంబర్ ఆఖరునాటికి భూ సేకరణ పూర్తి చేసి మార్చి 31 లోపు వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభిస్తాం. హైదరాబాద్ తరహాలోనే వరంగల్‌కు ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎయిర్ పోర్టు పూర్తి చేస్తాం. వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సమ్మక్క - సారలమ్మ మందిరం అద్భుతంగా నిర్మాణవుతోందని, అదే తరహాలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తాం. తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.. రాష్ట్రంలో ప్రతి మారుమూల తండాకు రోడ్డు కనెక్టివిటీ ఉండాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో ఏ గ్రామానికీ రోడ్డు లేదన్న మాట వినదలచుకోలేదని అన్నారు. రోడ్లు, భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో 20 వేల కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మిస్తున్నాం.

ప్రతి గూడెం నుంచి మండల కేంద్రానికి, ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసలు, జిల్లా కేంద్రం నుంచి రాజధానికి నాలుగు వరుసల రోడ్లు వేస్తున్నాం. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో మహిళాభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఉచిత బస్సు సౌకర్యం, సంఘాలకు వడ్డీ లేని రుణాలు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఉత్పత్తుల విక్రయానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్, బస్సులకు యజమాను లుగా.. ఇలా అనేక పథకాలు అమలు చేస్తున్నాం. ఇంటి ఆడబిడ్డకు చీరె పెట్టడం ఒక సంప్రదాయం. ఇంట్లో సొంత సోదరుడి తరహాలో ప్రతి ఏటా సారె పండుగ చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది ఆడబిడ్డలకు చీర అందిస్తున్నాం. రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఆడబిడ్డకు చీరె చేరాలి. రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ కూడా నాకు చీర రాలేదని అనొద్దు. గ్రామీణ ప్రాంతాల్లో పూర్తయ్యాక, మార్చిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణ, మున్సిపాలిటీల్లో చీరె అందజేస్తాం. ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోంది. రాష్ట్రంలో 1.10 కోట్ల రేషన్ కార్డులు ఉండగా, 3.10 కోట్ల మంది బిడ్డలకు సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రభుత్వంపై 13 వేల కోట్ల రూపాయల భారం అవుతున్నా పేదవారి ఆకలి తీర్చాలని, వారు కడుపునిండా భోజనం చేయాలని సన్నబియ్యం ఇస్తున్నాం. పేదవారి ఆత్మగౌరవం పెరగాలన్న లక్ష్యంతో వారికి ఇందిరమ్మ ఇండ్లు ఉండాలని, ఆర్థికంగా భారమైనప్పటికీ ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలయ్యాయి..." అని సంక్షేమ కార్యక్రమాల లక్ష్యాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.




# ఇందిరమ్మ ఇళ్లపై కీలక నిర్ణయం..!

హైదరాబాద్ : రాష్ట్రంలో మూడు లక్షల ఇందిరమ్మ ఇళు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. త్వరలో లక్ష ఇళ్లు గృహప్రవేశానికి సిద్ధం అవుతాయని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మూడు లక్షల ఇళ్లకు గృహప్రవేశం పూర్తి అవుతుందని వివరించారు. వచ్చే ఏప్రిల్ నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం అవుతుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**ప్రణాళికలు చేస్తున్నాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...** కోర్ అర్బన్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం కూడా ప్రణాళిక సిద్ధమైందని వెల్లడించారు. గ్రౌండ్ ప్లస్ ఫోర్ బిల్డింగ్ నిర్మించి పేదలకు ఇచ్చే ప్రణాళికలు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. త్వరలో అర్బన్ ప్రణాళిక ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఓ ఆర్ ఆర్‌కు ఆనుకుని నలువైపులా ఉన్న స్థలాల్లో ఇళ్లు నిర్మిస్తామని తెలిపారు. ఒక్కో చోట 10వేల ఇళు నిర్మించి నో ప్రాఫిట్, నో లాస్ కింద మధ్యతరగతి ప్రజలకు ఇస్తామని వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో ప్రణాళికలు ప్రకటిస్తామని పేర్కొన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**కేసీఆర్ ప్రభుత్వంలో హౌసింగ్ శాఖ నిర్వీర్యం..** గత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ శాఖను నిర్వీర్యం చేసిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ శాఖను తిరిగి తాము బలోపేతం చేశామని వివరించారు. గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన ఇళ్లకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని తాము ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు.

రూరల్‌లో, అర్బన్‌లో ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు కూడా త్వరలో శుభవార్త చెబుతామని పేర్కొన్నారు. ఒక విడతలోనే ఇళ్లు ఇచ్చి తాము చేతులు దులుపుకోమని చెప్పుకొచ్చారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు..** హిల్ట్‌పాలసీపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. హిల్ట్ పాలసీపై కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ అధికారంలోకి వస్తే హిల్ట్ పాలసీ రద్దు చేస్తామని అంటున్నారని... నోటికొచ్చినట్లుగా కేటీఆర్ మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని.. వారి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా చేశారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం చాలా వినూత్న నిర్ణయాలు తీసుకుంటుందని.. కేసీఆర్ హయాంలో లాగా తాము చేయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.




హైదరాబాద్: ఎన్నికల్లో ఫైట్ చేయడం, గెలవడం తన రక్తంలోనే ఉందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని హిమాయత్‌నగర్, నారాయణగూడలో రూ. 1.40కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అనర్హత వేటు అంశంపై దానం స్పందించారు. "రాజీనామా ప్రస్తావన ఇంకా రాలేదు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. నాకు ఎన్నికలు కొత్త కాదు.. ఇప్పటికి 11 సార్లు కొట్లాడిన చరిత్ర ఉంది. అనర్హత అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. నా వాదనలు వినిపిస్తాను. రేవంత్‌రెడ్డి మరో పదేళ్లు సీఎంగా కొనసాగితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుంది. రైజింగ్ తెలంగాణ కోసం తలపెట్టిన గ్లోబల్ సమ్మిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా నిర్వహిస్తుంది" అని దానం నాగేందర్ అన్నారు.



# శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికుల ఆందోళన

హైదరాబాద్: ఇండిగో విమానాల రాకపోకలను నిలిపేయడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తం 92 విమానాలు రద్దు చేసినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఇందులో శంషాబాద్‌కు రావాల్సినవి 43, ఇక్కడి నుంచి వెళ్లాల్సినవి 49 ఉన్నాయి. ముందుగా బుక్ చేసుకున్న సర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చెక్‌ఇన్ అయిన తర్వాత రద్దు సమాచారం ఇవ్వడంపై నిరసన తెలిపారు. మరోవైపు విశాఖ నుంచి 8 ఇండిగో విమాన సర్వీసులు రద్దు చేశారు. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, అహ్మదాబాద్‌కు వెళ్లాల్సినవి ఉన్నాయి.

**ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమానం...** ఏపీ మంత్రి పార్థసారథి జోక్యంతో శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు ప్రత్యేక విమాన సదుపాయాన్ని కల్పించారు. అంతకుముందు విజయవాడ వెళ్లేందుకు శంషాబాద్‌లో ఇండిగో విమానం కోసం పార్థసారథి వేచి ఉన్నారు. అయ్యప్ప భక్తులు ప్రయాణించే విమానం ఆలస్యంపై అడిగి తెలుసుకున్నారు. వారి ఆందోళనను గమనించి స్వయంగా కేంద్రమంత్రి రామ్మోహన్‌తో మాట్లాడారు. శబరిమలకు విమాన సర్వీసు ఏర్పాటు చేయించారు. విజయవాడకు వెళ్లాల్సిన విమానం మిస్ కావడంతో మంత్రి పార్థసారథి రోడ్డు మార్గంలో బయలుదేరారు. తమకోసం శ్రమపడి ప్రయాణ సదుపాయం కల్పించిన ఆయనకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు.




కంటోన్మెంట్: నగరంలోని శామీర్‌పేటలో కారులో భారీగా హవాలా నగదు లభ్యమైంది. టైర్లు, సీట్ల కింద రూ.4 కోట్ల నగదును పోలీసులు గుర్తించారు. హవాలా మార్గంలో తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో బోయిన్‌పల్లి క్రైమ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. హవాలా డబ్బు కేసులో 2024లో ఓ వ్యక్తి పరారయ్యాడు. ఇవాళ ఆ వ్యక్తి భారీ మొత్తంలో నగదుతో నిజామాబాద్ నుంచి వస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకొని, డబ్బును స్వాధీనం చేసుకున్నారు.

# హిల్ట్ పాలసీ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు




హైదరాబాద్, డిసెంబరు5 : హిల్ట్ పాలసీపై తెలంగాణ హైకోర్టులో ఇవాళ(శుక్రవారం) విచారణ జరిగింది. హిల్ట్ పాలసీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్లు దాఖలు చేశారు. 9,292 ఎకరాల భూ కేటాయింపుల విషయంలో రూపొందించిన జీఓ నిబంధనలకు విరుద్ధంగా ఉందని తెలిపారు.

దీనిపై సీబీఐ లేదా ఈడీ దర్యాప్తు చేయించాలని పిటిషనర్ సూచించారు. ఈ విషయంపై సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించాలని సూచించారు. ఇప్పటివరకు ఉన్న రికార్డులను సీజ్ చేసి ఫోరెన్సిక్ ఆడిట్ చేయించాలని కోరారు.

ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది హైకోర్టు. వెంటనే రిప్లై ఫైల్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 29వ తేదీకు వాయిదా వేసింది హై కోర్టు.

# హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్: హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలంగాణ హైకోర్టుకు హాజరై క్షమాపణ చెప్పారు. బతుకమ్మకుంట కేసు విచారణలో భాగంగా ఆయన హాజరయ్యారు. ఈ కేసులో హైడ్రాపై ఎ.సుధాకర్‌రెడ్డి అనే వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. ఈక్రమంలో న్యాయస్థానం ఆదేశాలతో రంగనాథ్ కోర్టుకు వచ్చారు.

**అసలేం జరిగిందంటే..** హైదరాబాద్ బతుకమ్మకుంట పరిధిలోని ప్రైవేటు స్థలానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలని జూన్ 12న ఇచ్చిన ఉత్తర్వులను ఉల్లంఘించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలంటూ ఎ.సుధాకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అక్టోబరు 31న విచారించిన హైకోర్టు.. కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో నవంబరు 27న వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలంటూ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే బాచుపల్లిలో అత్యవసర పనులు ఉన్నందున హాజరుకాలేకపోతున్నానని.. మినహాయింపు కోరుతూ రంగనాథ్ మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావులతో కూడిన ధర్మాసనం నవంబర్ 27న విచారణ చేపట్టింది.

ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది స్వరూప్ ఊరిళ్ల వాదనలు వినిపిస్తూ తప్పనిసరి అధికారిక విధులతోపాటు, తన హాజరుతో కోర్టును ఇబ్బంది పెట్టరాదన్న కారణంగా మినహాయింపు కోరుతున్నారనగా ధర్మాసనం తీవ్రంగా స్పందిస్తూ ఆయన కోర్టు పట్ల చూపిన దయకు అభినందనలు తెలియజేస్తున్నామని వ్యాఖ్యానించింది. కోర్టు తలచుకుంటే ధిక్కరణను ఎదుర్కొంటున్న కమిషనర్‌ను ఉదయం నుంచి సాయంత్రం వరకు కోర్టులో నిలబెట్టగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించింది. హాజరు మినహాయింపునకు నిరాకరిస్తూ కమిషనర్ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను కొట్టివేసింది. ఈక్రమంలో శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తాజాగా హైకోర్టు ఎదుట హాజరై క్షమాపణలు చెప్పారు.



# హిడ్మా ఎన్‌కౌంటర్‌కు దేవ్‌జీ కారణం కాదు: మావోయిస్టులు

చర్ల: దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మీడియా ప్రతినిధి వికల్ప్ పేరిట మావోయిస్టులు మరో లేఖ విడుదల చేశారు. నవంబర్ 27 నాటి లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చికిత్స కోసం ఓ కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడ వెళ్లారని వికల్ప్ అందులో పేర్కొన్నారు. నిరాయుధుడైన హిడ్మా సహా ఆరుగురిని పోలీసులు హత్య చేశారని ఆరోపించారు. ఎన్‌కౌంటర్‌లో హిడ్మా చనిపోయాడని కట్టుకథ ప్రచారం చేశారన్నారు. ఆయన హత్యకు కలప వ్యాపారి, బిల్డర్, ఐటీడీఏ కాంట్రాక్టరే కారణమని పేర్కొన్నారు.

హిడ్మా, శంకర్ ఎన్‌కౌంటర్లపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మనీశ్ కుంజాం, సోని చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించారు. "అరెస్టైన వారిలో కామ్రేడ్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి లేరు. పోలీసులతో వారిద్దరూ ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదు. హిడ్మా ఎన్‌కౌంటర్‌కు దేవ్‌జీ కారణమని మాజీ ఎమ్మెల్యే మనీశ్ కుంజా ఆరోపించడం కుట్రే. విజయవాడలో అరెస్టైన కామ్రేడ్లకు న్యాయ సహాయం అందించాలి. ప్రజాపక్ష న్యాయవాదులు, హక్కుల కార్యకర్తలు వారికి సహాయం చేయాలి" అని లేఖలో వికల్ప్ కోరారు.



# పవన్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా

ఉండవల్లి: చంద్రబాబు విజన్‌కి తగ్గట్టు అమరావతి ఫ్యూచరిస్టిక్ క్యాపిటల్‌గా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించేందుకు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. "పవన్ కల్యాణ్‌పై అప్పటి పరిస్థితుల మేరకు వ్యాఖ్యలు చేశా.. ఇప్పుడు చంద్రబాబును ఆహ్వానించడానికి వచ్చా. రెండు రాష్ట్రాలు కలిసి ఉండాలి.. అదే స్నేహం కొనసాగాలి. చంద్రబాబు విజన్ 2020 అభివృద్ధికి ప్రతిరూపం హైదరాబాద్" అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

# ఐబొమ్మ రవికి బిగ్ షాక్.. మరోసారి కస్టడీకి కోర్టు అనుమతి

హైదరాబాద్, డిసెంబరు5 : ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవి కేసుపై నాంపల్లి కోర్టులో ఇవాళ(శుక్రవారం) విచారణ జరిగింది. నిందితుడు రవిని మూడోసారి కస్టడీకి అనుమతి ఇవ్వాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు పిటిషన్లు దాఖలు చేశారు. అలాగే మరో నాలుగు కేసుల్లో కస్టడీ కోరుతూ పోలీసులు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. మూడు కేసుల్లో మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది నాంపల్లి కోర్టు. ఒక్కో కేసుకు ఒక్కో రోజు కస్టడీ అనుమతి ఇచ్చింది న్యాయస్థానం. అయితే, నాలుగు కేసుల్లో ఒక కేసు కస్టడీ తిరస్కరణకు గురైంది. పోలీసుల వాదనలతో ఏకీభవించి ఐబొమ్మ రవిని కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఇప్పటికే రెండుసార్లు ఆయనను కస్టడీకి తీసుకొని విచారించారు సైబర్ క్రైమ్ పోలీసులు. మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇచ్చింది నాంపల్లి కోర్టు. ఈ క్రమంలోనే శనివారం, సోమవారం, మంగళవారం ఐబొమ్మ రవిని కస్టడీ విచారణ చేయనున్నారు పోలీసులు. ఈ నేపథ్యంలోనే రవి బెయిల్‌పై సోమవారం వాదనలను మరోసారి విననుంది నాంపల్లి కోర్టు.




# గుడ్ న్యూస్ చెప్పిన ఆర్‌బీఐ.. వడ్డీ రేట్లపై మరో 0.25 శాతం కోత

ముంబయి: ఈ ఏడాది ఇప్పటికే వడ్డీ రేట్లపై ట్రిపుల్ బొనాంజా ప్రకటించిన ఆర్‌బీఐ.. మరోసారి గుడ్‌న్యూస్ చెప్పింది. కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. దీంతో రెపో రేటు 5.25 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. రూపాయి పతనం కొనసాగుతున్నప్పటికీ ద్రవ్యోల్బణం కనిష్ఠ స్థాయికి పడిపోవడం, వృద్ధి రేటు పెరగడంతో రేట్ల కోత చేపట్టినట్లు మల్హోత్రా వెల్లడించారు. వడ్డీ రేట్లను తగ్గించడంతో గృహ, వాహన రుణ గ్రహీతలకు మరికొంత ఉపశమనం లభించినట్లయ్యింది. కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాదిలో ఇప్పటివరకు రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.

**ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలో కీలక అంశాలివే..** జీఎస్‌టీ హేతుబద్ధీకరణతో కొనుగోళ్లు పెరగడంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2శాతం వృద్ధి నమోదైంది. దీంతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ వృద్ధి రేటు అంచనాలను 6.8 శాతం నుంచి 7.3 శాతానికి పెంచుతున్నాం. ద్రవ్యోల్బణం కూడా తగ్గుముఖం పట్టింది. అందువల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం అంచనాలను 2.6శాతం నుంచి 2 శాతానికి తగ్గిస్తున్నాం. రూ.1 లక్ష కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీస్‌ల విక్రయాల కోసం ఓపెన్ మార్కెట్ ఆపరేషన్స్‌ను నిర్వహించాలని నిర్ణయించాం.

విదేశీ మారక నిల్వలు 686 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. రాబోయే 11 నెలల వరకు దిగుమతులకు ఇవి ఉపయోగపడతాయి.

సాక్షిత WWW.SAKSHITHANEWS.COM



## సూర్యాపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్: ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

సాక్షిత సూర్యపేట జిల్లా ప్రతినిధి: సూర్యాపేట జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఐదుగురిలో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు జరిమానా, మిగతా ముగ్గురికి జరిమానాలు విధించారని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసు విభాగం వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. వారిని కోర్టులో హాజరుపర్చగా, సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూ




ర్తి శ్రీమతి పి.వి. రమణ ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున జరిమానా విధించారు. మిగతా ముగ్గురికి కలిపి రూ.3,500 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్య అని, ఇటువంటి చర్యలకు కఠినంగా వ్యవహరించబడుతుందని ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. పోలీసులు నిర్వహించే వాహన తనిఖీలకు ప్రజలు సహకరించాలని, అవి పూర్తిగా ప్రజల భద్రత కోసం మాత్రమేనని ఆయన సూచించారు.

## విద్యావంతులు సామాజిక సేవ చేసేందుకు ముందుకు రావాలి

### సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్

సాక్షిత వనపర్తి :విశ్రాంత ఉద్యోగులు విద్యావంతులు తమవంతు సామాజిక సేవలో పాల్గనాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ అన్నారు.మూడున్నర దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి శుక్రవారం జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల నందిపహాడ్ నారాయపేట జిల్లాలో ఉద్యోగ విరమణ చేసిన వెంకట్ రామ్ రెడ్డిని మహబూబ్ నగర్ పట్టణం భగీరత కాలనీ లోని ఆయన నివాసంలో సాహితీ కళావేదిక పక్షాన శాలువ జ్ఞాపికలతో



ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ విధులు నిర్వహించి రిటైర్డ్ అవుతున్న విద్యావేత్తలు తమ విశ్రాంత సమయంలో సామాజిక సేవలో పాల్గంటూ పలువురికి మార్గదర్శకం కావాలని అన్నారు.ప్రధానోపాధ్యాయుడిగా వెంకట్ రామ్ రెడ్డి విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేశారని జిల్లా విద్యాశాఖలో కూడా ఆయన తన సేవలు అందించారని శంకర్ గౌడ్ తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో వ్యాఖ్యాత భైరోజు చంద్ర శేఖర్, యువకవి రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ..

సాక్షిత : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బర్మ



ప్రవీణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు గంగయోల వెంకటేష్, బోగారం వెంకటేష్, గరిసె సతీష్, మంత్రి రఘునాథ్, గంగయోల రాకేష్, చింతల రాజు యాదవ్, పోశెట్టి భిక్షపతి, యాదగిరి యాదవ్, సాయినాథ్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గన్నారు..

## ఐనవోలు మండలంలో ఖాళీ అవుతున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు...

### బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగరాజు ...

### గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు..



సాక్షిత : హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పరిధిలోని ఉడుతగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు జన్నపురెడ్డి దేవిక - నరోత్తం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి లతో పాటు కార్యకర్తలు సుమారు 50 మంది వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి జ కే.ఆర్. నాగరాజుజ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు...అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే నాగరాజు వారికి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూరేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పాత, కొత్త అనే విభేదాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని, గ్రామ అభివృద్ధికి బలమైన నాయకత్వం అందించాలని ప్రజలను కోరారు.గ్రామాభివృద్ధి కోసం తమవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే , కాంగ్రెస్ పాలనలో సంక్షేమం %౦% అభివృద్ధి సమర్థవంతంగా అమలు అవుతున్నాయి అని ప్రజలకు వివరించారు. గ్రామ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, జిల్లా %nWU% ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ మండల నాయకులు రాకేష్ రెడ్డి, మార్నేని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు బరిగెల ఆరోగ్యం, వెంకటయ్య గ్రామ యూత్ అధ్యక్షుడు రాము, కుమార్, లక్ష్మయ్య, కిరణ్, సంపత్ తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గన్నారు..

## చిలకలూరిపేటలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన

### జనసందోహం, ఘనస్వాగతం

### మండలనేని చరణ్ తేజ టీం ఆధ్వర్యం అత్యంత వైభవంగా ఫ్లెక్సీలు, భారీ కటౌట్, గజమాల, జనసేన జెండాలు



సాక్షిత : చిలకలూరిపేట పర్యటనకు రానుండటంతో, పట్టణం జనసేన కార్యకర్తలు, అభిమానుల సందడితో దద్దరిల్లిపోయింది. ఈ పర్యటన సందర్భంగా చిలకలూరిపేట పట్టణం అంతా జనసేన వర్ణం పులుముకుంది.

జనసేన శ్రేణుల భారీ ఏర్పాట్లుజనసేన నాయకుడు మండలనేని చరణ్ తేజ టీం ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు అత్యంత వైభవంగా జరిగాయి. కొత్త మార్కెట్ యాడ్ నుండి శారద హైస్కూల్ వరకు ప్రధాన మార్గంలో ఎక్కడ చూసినా భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, జనసేన జెండాలు, గజమాలలు దర్శనమిచ్చాయి. పట్టణమంతా జనసేన జెండాలతో, కార్యకర్తల కోలాహలంతో నిండిపోయింది. ఇది పవన్ కళ్యాణ్ పట్ల అభిమానుల్లో ఉన్న అపారమైన ప్రేమను, గౌరవాన్ని ప్రతిబింబిస్తోంది.

**స్వాగతం కోసం ఎదురుచూపులు**

ఉప ముఖ్యమంత్రి రాక కోసం కేవలం పట్టణంలోనే కాకుండా, చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా జనసేన అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎడ్లపాడు, తిమ్మాపురం, గణపవరం, నరసరావుపేట సెంటర్, విజయ బ్యాంక్ సెంటర్, అడ్డ రోడ్డు సెంటర్, విశ్వనాథ్ సెంటర్, కళామందిర్ సెంటర్ వంటి ముఖ్య కూడళ్లలో వందలాది మంది అభిమానులు గంటల తరబడి ఎదురుచూస్తున్నారు. వారు తమ అభిమాన నేతకు గజమాలలు సమర్పించి ఘనంగా స్వాగతం పలికేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.

### ఇందిరమ్మా క్యాంటీన్ ను ప్రారంభించిన కార్పొరేటర్




సాక్షిత : శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ వద్ద ఇందిరమ్మా క్యాంటీన్ ను జోనల్ కమీషనర్ హేమంత్ భోర్కడే తో, డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ప్రజలకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన కార్పొరేటర్ .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల అభ్యున్నతికి చేయూతనిస్తూ.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో హైదరాబాద్ నగరంలో ఉపాధి కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చే వారి సౌకర్యార్థం ఉదయం అల్పాహారం మధ్యాహ్నం సమయంలో భోజనం చేయడానికి ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మా క్యాంటీన్ లను ప్రారంభించుకోవడం పేదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. బయట హోటల్ లలో 5 రూపాయలకు టీ కూడా రాదని, అలాంటిది ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా ప్రజలకు 5 రూపాయలకే నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించడం జరుగుతుందని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. ఈ క్యాంటీన్లను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మార్కెట్ అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏఎంహెచ్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఈఈ శిరీష, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ప్రెసిడెంట్ డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కే రాంచందర్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ కవిత గోపికృష్ణ, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఆంజనేయులు, కృష్ణ యాదవ్, అజీమ్, మొయిన్, దాదు, చిన్న, శ్రీనివాస్ రెడ్డి, రాజు, వినయ్ తదితర జిహెచ్ఎంసీ సంభందిత సిబ్బంది, స్థానికవాసులు తదితరులు పాల్గన్నారు.

## గ్రామపంచాయతీ బరిలో నిలిచిన అభ్యర్థులకు అవగాహన





సాక్షిత సూర్యపేట జిల్లా ప్రతినిధి: మొదటి విడతలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరగనున్న సూర్యాపేట మండల పరిధి గ్రామపంచాయతీ ఎన్నికల గ్రామాలలో సర్పంచి, వార్డు అభ్యర్థులు ఖరారు కావడం జరిగింది, ఈ సందర్భంగా కరారైన అభ్యర్థులకు సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఎన్నికల నియమా వళి పట్ల, ఖర్చుల నిర్వహణ, ప్రచారము, సమయపాలన అంశాలపై శుక్రవారం రోజున అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సమావేశం నందు ఎన్నికల బరిలో ఉన్న అభర్థులకు సూచనలు, నియమ నిబంధనలతో కూడిన పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎన్నికల పరశీలకులు రవి, జిల్లా ఎస్పీ నర్సింహ సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణుమాధవ్ పాల్గన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు, ఎన్నికల నియమాలు పట్ల అవగాహన పెంచుకోవాలని కోరారు. పరిమితికి మించి ఖర్చులు పెట్టవద్దని ప్రతి దానిని ఎన్నికల పరిశీలకులు గమనిస్తూ ఉంటారని సూచించిన నిబంధనల ప్రకారం ఖర్చులు పెట్టుకోవాలని కోరారు, సమయపాలన ముఖ్యమని సూచించారు. అనంతరం ఎస్పీ నరసింహ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, ఎన్నికల బరిలో అంతా సొంత ఊరు వారి ఉంటారు కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని ప్రచార సమయంలో ఒకరికొకరు ఎదురుపడి సమస్యలు తెచ్చుకోవద్దని సూచించారు. ఎన్నికలు జరిగే పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల పరిధి 200 మీటర్ల పరిధి ఆంక్షలు అమలులో ఉంటాయని ఆంక్షలకు తగినట్లుగా నడుచుకోవాలని అన్నారు.

ఫలితాలు అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని సూచించారు. బాణాసంచా పేల్చడం, డిజె లు ఉపయోగించడం నిషిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఆర్డిఓ వేణు మాధవ్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ఎమ్మార్వో కృష్ణయ్య, ఎంపీడీవో, రూరల్ ఎస్సై బాలు నాయక్, మండలాధికారులు, ఎన్నికల విధుల సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్ నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరిన BRS అభ్యర్థి

సాక్షిత : ఏకగ్రీవమైన 6వ వార్డు అభ్యర్థికాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న గ్రామ యువకులుసాక్షిత వనపర్తి డిసెంబర్ 5నియోజకవర్గంలోని గోపాల్పేట మండలం మున్ననూర్ గ్రామం కాంగ్రెస్ పార్టీ పక్షాన ఏకమైందిగ్రామ BRS సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కుమారుడు వంగూరు స్వామి తన సర్పంచ్ నామినేషన్ను ఉపసంహరించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారుఈయన వెంట గ్రామ యువకులు 20 మంది కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారువీరికి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఏకగ్రీవమైన 6 వ వార్డు



సభ్యుడు సోడే నరసింహను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారుకార్యక్రమంలో మత్స్య సహకార సంఘం మండల అధ్యక్షులు సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధీర మల్లు యాదవ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రాజు, వెంకట్రాంరెడ్డి, కే రాములు, కే చంద్రయ్య, స్వామి, సురేష్, శివశంకర్ గౌడ్, బాలపీరు, రాజేశ్వర్ రెడ్డి, నరసింహ, హరీష్, మధు,కురుమూర్తి తదితరులు పాల్గన్నారు

## చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**ఉచితన్యాయ సలహాల కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలనీ జిల్లాన్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిలర్స్...... డి కృష్ణయ్య, శ్రీదేవి లు సూచన**

సాక్షిత వనపర్తి :చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, డి కృష్ణయ్యలు సూచించారువనపర్తి జిల్లా,మండలం పెద్దగూడెం గ్రామపంచాయతీలో, ప్రాథమిక పాఠశాల పెద్దగూడెం మరియు వనపర్తిలోని హరిజనవాడ కాలనీలోని కర్రెమ్మ గుడి ప్రాంగణంలో ప్రజలకు, రైతులకు మరియు విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కృష్ణయ్య మాట్లాడుతూ రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. పెద్దగూడెంలోని రైతు వేదికలో



గతంలో ప్రారంభించిన అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా రైతులు సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం న్యాయ సలహాలను పొందవచ్చని తెలియజేశారు. హరిజనవాడ కార్యక్రమంలో పాల్గన్న అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం మరియు మోటార్ వాహనాల చట్టం గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదిం చవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గన్న కళాజాత బృందం ప్రజలలో చట్టాలపై అవగాహన పెంపొందించే విధంగా పాటలను పాడారు.

## బిఆర్ఎస్ నాయకుడి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

సాక్షిత వనపర్తి : వనపర్తి నియోజకవర్గం లోని పెద్దమందడి మండలం చిన్న మందడి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త కొమ్ము నరసింహ అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసు కొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతినీ తెలిపారుమాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డి ఎస్ బి సి యు డైరెక్టర్ నాగేంద్ర యాదవ్, గ్రామ ప్రెసిడెంట్ నరేష్, బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సరోజ,నాయకులు, శ్రీనివాస్ యాదవ్, కొమ్ము నిరంజన్, మూడావత్ శంకర్, కురుమూర్తి,నాయకులు,కార్యకర్తలు తదీతరులు ఉన్నారు

## జిల్లా ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదు చేసిన గోపాల్పేట సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి



సాక్షిత వనపర్తి :జిల్లా ఎన్నికల పరిశీలకులు మల్లయ్య బట్టుకు బి.ఆర్.ఎస్ గోపాల్ పేట సర్పంచ్ అభ్యర్థి కర్రోల్ల.స్వప్న కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులుగట్టు యాదవ్,మాజీ ఛైర్మెన్ ఎద్దుల.కరుణశ్రీ,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ వైస్ చైర్మెన్ కర్రీస్వామి,పెద్దింటి. వెంకటేష్ కె.మాణిక్యం,సీనియర్ నాయకులు ఏం.వేణు గోపాల్,గులాం ఖాదర్ ఖాన్, స్టార్.రహీమ్,నీలస్వామి,జోహెబ్ హుస్సేన్,సయ్యద్. జమీల్, హారీఫ్,మహేశ్వర్ రెడ్డి,ఖాదర్,అలీమ్ తదితరులు ఉన్నారు.

# తొలివిడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల్లో డిసెంబర్ 8న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి

## డిసెంబర్ 11 న ఎన్నికలు జరిగే మొదటి విడత ఎన్నికలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలి - జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



సాక్షిత వనపర్తి : మొదటి విడత ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మొదటి విడత ఎన్నికలు జరిగే గోపాల్పేట, రేవల్లి మండలాలను సందర్శించి ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. తుది జాబితాలో నిలిచిన పోటీ చేసే అభ్యర్థులకు వారికి కేటాయించిన గుర్తులను తెలియచేశారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. 8వ తేదీన పోలింగ్ సిబ్బందికి మండల కార్యాలయాల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహణకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే పోలింగ్ సిబ్బంది నుండి ఫారం 17, డ్యూటీ ఆర్డర్ కాపీ చూసి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ వెనకాల ఖచ్చితంగా రిటర్నింగ్ అధికారి సంతకం ఉండాలని లేనిపక్షంలో ఓటు చెల్లదన్నారు. సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పోస్ట్ చేశారా? ఎంతమంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పరిశీలించారు. సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ పంపిస్తే ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ జారీచేసినట్లు మార్క్ చేశారా లేదా అని తనిఖీ చేశారు. డిసెంబర్ 11న నిర్వహించనున్న ఎన్నికల ఏర్పాట్లపై అవగాహన కల్పించారు. బ్యాలెట్ బాక్సులు, మెటీరియల్ పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన వసతులు, పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు, రూట్ వారిగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అప్రమత్తం చేశారు. ఎన్నికలు పూర్తి అయి ఓట్ల లెక్కింపు, ఉప సర్పంచి ఎంపిక, తిరిగి బ్యాలెట్ బాక్సులు రిసెప్షన్ సెంటర్ లో అప్పగించే వరకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. గోపాల్పేట ఎంపీడీఓ డా. ఆయేషా అంజుం, తహసిల్దార్ తిలక్ రెడ్డి, రేవల్లి ఎంపీడీవో ఎ. కీర్తన, తహసిల్దార్ లక్ష్మీ, ఎంపీఓ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కోవూరు చెరువు పరిసర ముంపు ప్రాంతాన్ని ఆకస్మిక తనిఖీ

## అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పిన చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



సాక్షిత : నెల్లూరు జిల్లా కోవూరు చెరువు కట్టపై ప్రమాదకర పరిస్థితులలో నివాసం ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి చెరువు కట్ట పటిష్ట పరుస్తామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో ముంపుకు గురైన చెరువు పరిసర ప్రాంతాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. గుమ్మళ్ల దిబ్బ హైస్కూల్ లోని పునరవాస కేంద్రంలో ఉంటున్న వరద బాదితులకు భోజనం వసతి కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బలహీనంగా ఉన్న చెరువు కట్ట, కలుజ ప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. చెరువు పరిసర ప్రాంతంలో జనవాసాలకు భవిషత్తులో ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు 10 లక్షలతో చెరువు కట్ట పటిష్ట పరుస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. చెరువు కట్ట పై నివాసం ఉంటున్న 70 కుటుంబాల వారికి పక్కా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరై ఉన్నాయని వారిని అక్కడికి తరలించి చెరువు కట్ట పటిష్టత పనులు చేపడతామన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, యాకశిరి వెంకటరమణ రమణమ్మ, సాయి తేజ రెడ్డి, గాదిరాజ అశోక్, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ నియంత్రణకు చర్యలు

## రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీ గురుమూర్తి సూచన



సాక్షిత ప్రతినిధి – తిరుపతి: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో స్క్రబ్ టైఫస్ జ్వరం కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, వైద్యశాఖ అత్యంత అప్రమత్తంగా ఉండాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ అత్యధికంగా నమోదవుతున్న జిల్లాల్లో చిత్తూరు ముందంజలో ఉండడం ఆందోళనకు గురిచేస్తోందని ఎంపీ తెలిపారు. తిరుపతి జిల్లాలో కూడా కేసులు పెరుగుతున్న కారణంగా ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షా సదుపాయాలు, అవసరమైన మందులు సమృద్ధిగా ఉండేలా వైద్యశాఖ తక్షణం చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారులకు పిలుపునిచ్చారు. స్క్రబ్ టైఫస్ ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయమయ్యే వ్యాధి కాబట్టి ప్రజలు భయపడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఏ చిన్న అనుమానం వచ్చినా సమీప ఆసుపత్రిలో వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాలోనే ప్రారంభం

## ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



సాక్షిత : మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ తో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఒకే వేదిక పై తీసుకోచ్చేలా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖా మంత్రి లోకేష్ కు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ధన్యవాదాలు తెలియచేసారు. మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లో పాల్గొనేందుకై కొడవలూరు మండలం రాజుపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. హై స్కూల్ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన ఆమె తరగతి గదులలోనికి వెళ్లి విద్యార్థినీ, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ కళాకృతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పనితీరు మెరుగు పడాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సమన్వయం వుండాలన్నారు. రాజుపాళెం హైస్కూలులో అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకై విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 15 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మెన్ ఐఏఎస్ అధికారి పివి కృష్ణయ్య రాజుపాళెం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థేనని పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. 300 కు పైగా విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసించే ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, హై స్కూల్ హెడ్ మాస్టర్ ఓబులేసు, ఎంఈఓ 1 ప్రసన్నకుమారి, ఎంఈఓ 2 అంకయ్య, మండల అధ్యక్షుడు నాప వెంకటేశ్వర్లు రెడ్డి, విశ్వం, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి వంత పలకడమే జగన్ నైజం

## బెంగళూరు నుంచి గెస్ట్ విజిట్ వస్తే ప్రజల గురించి తెలుస్తుందా..?

## జగన్ తీరుపై టీడీపీ రాష్ట్రనేత వెంకిటీల ధ్వజం



సాక్షిత ప్రతినిధి – చిత్తూరు: వైసీపీ అధినేత, ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా.... అధికారం కోల్పోయినా... అవినీతికి వంత పాడటమే నైజంగా పెట్టుకున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చిత్తూరు తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సురేంద్ర కుమార్ శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ "నాలుగు గోడల మధ్య మూడు గంటల పాటు ప్రెస్ మీట్ పెట్టి జగన్ రెడ్డి ఏం సాధించారు?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉంటే ఓర్వలేక, బెంగళూరు నుంచి ప్రత్యేక విమానంలో గెస్ట్ లాగా రాష్ట్రానికి వచ్చి జగన్ రెడ్డి విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు వెళ్తుంటే జగన్ రెడ్డి దుష్ప్రచారం చేయడం సబబేనా? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డికి సంబంధించిన నాలుగు ఛానళ్లను అడ్డు పెట్టుకుని హంగామా చేస్తున్నారు. అందరు జర్నలిస్టులను పిలిచి, వారు వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం లేక తప్పించుకుంటున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వంటి నరరూప రాక్షసుడిని దేవతామూర్తిగా, జోగి రమేశ్ లాంటి వారిని గొప్ప వ్యక్తులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నాడని జగన్ ను ప్రజలు చీదరించుకుని ఓడిస్తే కూడా నిర్లజ్జగా ప్రెస్ మీట్లలో వెకిలి మాటలు మాట్లాడుతున్నాడని ఆగ్రహం చెందారు. తిరుమల పరకామణిలో స్వామివారి హుండీ కొట్టేసిన వారిని వెనకేసుకొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న జగన్ ను దేవుడు కూడా వదిలిపెట్టడని హితవు పలికారు. మహిళలపై దాడులు చేసిన వారిని, గంజాయి సరఫరా చేసే వైసీపీ నాయకులను జగన్ సమర్థించడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రజలు ఛీ కొట్టినా జగన్‌కు సిగ్గురావడం లేదని, ఆయన నైజాన్ని ప్రజలు గమనిస్తున్నారన్న విషయాన్ని జగన్ రెడ్డి గుర్తించాలి. "2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టింది. వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకెళుతుంటే, సూపర్ సిక్స్ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు తీసుకురావడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పరిశీలిస్తే.. "64 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఏడాదికి రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ. 10 వేల కోట్లు జమ చేశాం. 'అన్నదాత సుఖీభవ' రెండో విడత కింద రూ. 6310 కోట్లు అందించాం. 'దీపం-2' పథకం ద్వారా రూ. 2104 కోట్లతో 2.5 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశాం" మహిళల కోసం 'స్త్రీ శక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా 16,397 ఉపాధ్యాయ పోస్టులతో డీఎస్సీ నిర్వహించడం వంటివి మా ప్రభుత్వ విజయాలు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే రైతులకు డబ్బులు చెల్లిస్తున్నాము. తుఫాన్ నష్టానికి హెక్టార్‌కు రూ. 25 వేలు అందిస్తున్నాము. "ఇవన్నీ ప్యాలెస్‌లలో కూర్చుంటే కనిపించవు జగన్ రెడ్డీకి. మద్యం ద్వారా రూ. 3,500 కోట్లు అవినీతికి పాల్పడిన మీరు మద్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టారు. మీరు ఎన్ని కుట్రలు పన్నినా, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" ప్రజాస్వామ్యాన్ని కాపాడుతాం..

# కోదాడలో మీసేవ కేంద్రంపై మీసేవ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



సాక్షిత : ప్రతినిధి కోదాడ :కోదాడ పట్టణంలోని మీసేవ కేంద్రాన్ని ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) కమిషనర్ టి. రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అకస్మాత్తుగా కమిషనర్ సందర్శించడంతో కేంద్రంలో ఒకసారిగా హడావుడి నెలకొంది. సేవల నిర్వహణ, రుసుముల వసూళ్లు, టోకెన్ విధానం, డిజిటల్ రికార్డులు తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా కమిషనర్ కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరంగా ఆరా తీశారు. రిజిస్టర్ పరిశీలన, లాగిన్ రిపోర్టులు, పని వేళల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలపై ఆయన సిబ్బందిని ప్రశ్నించారు. సర్వీస్‌లను సమయానికి అందిస్తున్న తీరు, ప్రజలతో స్టాఫ్ ప్రవర్తన, పని తీరు చూసి కమిషనర్ అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా కేంద్ర నిర్వాహకుడు కొనసాగిస్తున్న క్రమశిక్షణ, సేవలపై చూపుతున్న నిబద్ధతను మెచ్చుకున్న కమిషనర్, అందరి సమక్షంలో మీసేవ నిర్వాహకుడికి సన్మానం చేసి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. నియమనిబంధనలు పాటిస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలు రాష్ట్రానికి ఆదర్శం. ఇక్కడి టీమ్ పనితీరును అభినందించాలి" అన్నారు. కమిషనర్ తనిఖీ సన్మానం జరుగుతుండగా ప్రజలు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వివరించారు. కొద్ది నిమిషాలు వారితో మాట్లాడి, అవసరమైన దిశలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. కోదాడలో మీసేవ సేవలు మరింత మెరుగుపడతాయన్న నమ్మకంతో స్థానికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సిహెచ్. సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ, ఈడియం గఫూర్ అహ్మద్, డిస్టిక్ మేనేజర్ సైదా నాయక్, మీసేవ నిర్వాహకుడు కొదుమూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి పీఎంపీ సేవలు ఎంతో అభినందనీయం చౌకచర్ల భాస్కర్ రెడ్డి



సాక్షిత : నెల్లూరు, పిఎంపి జిల్లా కార్యాలయం నందు , జిల్లా పి.ఎం.పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ ను శాలువాతో సన్మానించిన నారాయణ మెడికల్ గ్రూప్స్ ఎజిఎం చౌకచర్ల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల విజయవాడ, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా కేంద్రం నందు జరిగిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు 2025 కు గాను, నెల్లూరు జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా జాతీయ ఉత్తమ సేవ అవార్డు ను గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. గజల్ శ్రీనివాస్ చేతుల మీదుగా మరియు ఈనెల 1న వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. ఏ. సుజాత, జిల్లా ఎయిడ్స్ అండ్ టీబి నియంత్రణ అధికారి డా. షేక్. ఖాదరవల్లి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని, మెమెంటోను అందుకోవడం ఎంత అభినందనీయమని, ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, వైద్య ఆరోగ్య అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించినందుకు గాను బుజబుజ నెల్లూరు కి చెందిన ప్రాథమిక వైద్యుడు, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాభారత్ పడుచూరు వెంకట సత్యనారాయణ (సత్యం) తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పిడిసిఎల్ చైర్మన్ తో ఆర్టిఐ ఫోరం నేతలు మీట్

సాక్షిత ప్రతినిధి – తిరుపతి: ఎఫ్‌ఆర్టిఐ జాతీయ గౌరవ అధ్యక్షులు పి. చంద్ర మోహన్, అధ్యక్షులు ఎం. ప్రసాద్ సూచనల మేరకు తిరుపతి విద్యుత్ భవనంలో ఏపీఎస్పిడిసిఎల్ చైర్మన్ శివశంకర్ ను ఫోరం ఫర్ ఆర్టిఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ కె. అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో మీట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రజలు , రైతులు, వ్యాపార, వాణిజ్య సంస్థలు , ఇళ్లలోని మీటర్స్ కు సంబంధించి సామాన్య ప్రజలు పలు జిల్లాల్లో ఎదుర్కొంటున్న విద్యుత్ బిల్లుల సమస్యలను, విద్యుత్ శాఖలోని కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ సమస్యలను ఫోరం ఫర్ ఆర్టిఐ నేతలు చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్ని ప్రధాన సమస్యలను కూలంకషంగా విన్న చైర్మన్ త్వరలో ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులందరినీ ప్రజా సమస్యల పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించేటట్లు చేస్తామని తెలిపారు. మంచి ప్రణాళికలు తయారు చేసుకుని, నిత్యం పర్యవేక్షణ చేస్తూ తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలమీద చైర్మన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. ఎఫ్‌ఆర్టిఐ రాష్ట్ర సలహా దారులు బి. మురళి కూడా ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సమావేశంలో కరాటే చంద్రశేఖర్ రాయల్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్, వెంకట్, జిల్లా జనరల్ సెక్రటరీ తిరుమల రెడ్డి, కడప



జిల్లా ఎఫ్‌ఆర్టిఐ ప్రెసిడెంట్ కిరణ్, ఎంప్లాయ్స్ వైస్ ప్రెసిడెంట్, తిరుపతి పట్టణ సెక్రటరీలు శివ, దాము తదితర యాక్టివ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ నేల దినోత్సవం వేడుకలు...

సాక్షిత కోదాడ :కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 5 శుక్రవారం నాడు ప్రపంచ మనిషి మనుగడ మట్టితోనే. సృష్టికి మూలం మానవ జీవనాధారం మట్టి. మట్టి సంరక్షణతోనే పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణ .నేల లో పోషక లోపం రాబోవు తరాలకు శాపం , వరల్డ్ సాయిల్ డే (ప్రపంచ మట్టి దినోత్సవం) సందర్భంగా మట్టి మేలు తలపెట్టి నేల తల్లికి పూజ. నేల దినోత్సవం సందర్భంగా పాఠశాల యూత్ అండ్ ఎకో క్లబ్, నేషనల్ గ్రీన్ క్రాప్స్( ఎన్ జి సి) కమిటీ సంయుక్త సారథ్యంలో గ్రీన్ డ్రెస్ ధరించి విద్యార్థులు నేల నినాదాలు ప్లే కార్డులతో "నేలను సంరక్షించడానికి మరియు పరిరక్షణ కోసం కట్టుబడి ఉంటానని " నేల తల్లికి పూజ చేసి, ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు డి. మార్కండేయ పాల్గొని మాట్లాడినారు ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు భూమిపట్ల మట్టి పట్ల గౌరవాన్ని కలిగి ఉండటం భవిష్యత్తులో నేలను కాపాడతానని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేయడం , మరియు పాఠశాలలో రసాయనిక ఎరువులు పురుగుమందులు వినియోగించకుండా, బడి తోట ,కిచెన్ గార్డెన్ నిర్వహణను పూర్తి ఆర్గానిక్ పద్ధతిలో ఔషధ మొక్కలు, పూలు మొక్కలు పెంచడం, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లతోట పెంపకానికి కృషి



చేస్తున్న యూత్ అండ్ ఎకో క్లబ్ మరియు ఎన్ జి సి టీం విద్యార్థులు గైడ్ టీచర్స్ ను ప్రత్యేకంగాఅభినందించినారు . సమాజంలో ప్రతి ఒక్కరూ నేల ఉపరితలంపై గాలి నీరు ప్రకృతి వృక్ష సంపద పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరినారు. ఆరోగ్యకరమైన మట్టితోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం , సుస్థిర, సంతులిత ఆర్థిక అభివృద్ధి సాధ్యమని, మనిషి మనుగడకు మూలం నేల నాణ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించినారు. కార్యక్రమంలో ఎకో క్లబ్, గైడ్ టీచర్స్ బడుగుల సైదులు, వి. శ్రీనివాసరావు, ఎం .చిన్నప్ప గ్రీన్ టీం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎం . వీర బ్రహ్మాచారి, ఎస్ కె. ఖాజా మియా విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రక్క రాష్ట్రం నుండి ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నాం డి.ఎస్.పి శ్రీనివాస్‌రెడ్డి...

సాక్షిత కోదాడ ప్రతినిధి:ఇతర రాష్ట్ర నుండి మన రాష్ట్రంలోకి రాకుండా ఆరు చెక్కు పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగింది.చెక్ పోస్ట వద్ద 24 గంటలు నిఘా పెట్టడం జరిగింది. ఇతర రాష్ట్రాలనుండి వస్తున్న ధాన్యం లారీలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరుగుతుంది.జిల్లా సివిల్ సప్లయ్ అధికారుల సమన్వయంతో



కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఏడు లారీలు,ఒక్క ట్రాక్టర్ పై కేసు నమోదు చేయడం జరుగుతుంది.అనుమతి లేకుండా మన రాష్టంలోకి ప్రవేశిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.రెండు, మూడు విడుతలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుంది.నియోజకవర్గం వ్యాప్తంగా 120 గ్రామపంచాయతీ లకు గాను 77 సమస్య ఆత్మక గ్రామాలుగా గుర్తించడం జరిగింది.ప్రజలను చైతన్యం కోసం పోలీసుల కళాజాత గ్రామంలో తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నాం.

## అభివృద్ధి చేశాం అవకాశం ఇవ్వండి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

సాక్షిత వనపర్తి :అభివృద్ధి చేశాం అవకాశం ఇవ్వాలని గణపురం మండల కేంద్రంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా తన మన తారతమ్యం లేకుండా పని చేశామని ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్కే ఉందని మండల కేంద్రంలో క్యామ అజంతగెలుపు కీలకమని అన్నారు ఎన్నికలకు ముందు కెసిఆర్ కు మించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చిందని నేడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓట్ల అడిగేందుకు వచ్చేయ్ కాంగ్రెస్ నాయకులను రైతులకు భరోసా లేదని మహిళలకు 2500 ఆసరా పింఛన్లు 4000 తులం బంగారం విద్యార్థులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ కేసీఆర్ కిట్టు కంటి వెలుగు బతుకమ్మ పండుగ చీరలు ఏమయ్యా అని నిలదీయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు.

## ఘనంగా పద్మశ్రీ ఘంటసాల 103వ జయంతి వేడుకలు

**- ఘంటసాల పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారు**

సాక్షిత వనపర్తి సిటిజన్ న్యూస్ సీఈఓ మరియు వనపర్తి కళాకారుల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో గాన గంధర్వులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 103వ జయంతిని పురస్కరించుకొని స్వరాంజలి కార్యక్రమం జిల్లా సిఐటియు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహకులు,జర్నలిస్టు డి.రవిప్రసాద్ ను కళాకారులు శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం



వక్తలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజాన్ని పీడిస్తున్న అసాంఘిక కార్యకలాపాలను రూపుమాపేందుకు ఇలాంటి వేదికలు ఎంతైనా అవసరమని వాటిని ప్రోత్సహించడం మన అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జబ్బార్, గంధం నాగరాజు, గాయకులు, గాయనీ మనులు రిటైర్డ్ టీచర్ సత్తార్, నందిమల్ల రాములు, ఉపాధ్యాయులు రవిప్రసాద్ గౌడ్, గంధం రాజు, వెంకట్ పి ఈ టి, ఉపాధ్యాయురాలు శ్రీమతి సుజాత, ఉపాధ్యాయులు నరేందర్, బ్రహ్మయ్య చారి, కార్యక్రమ నిర్వాహకులు గంధం రవి, మోహన్, సంజీవరావు మరియు సంగీత అభిమానులు తదితరులు పాల్గన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

సాక్షిత : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండలంలోని పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. సీనియర్ నాయకులు బొల్లు వెంకటేశ్వరరెడ్డి, ఉమ్మల రాములమ్మతో పాటు సుమారు 30 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జుజ్జురి దుర్గారావు, పల్లెల రామలక్ష్మయ్య తదితరుల సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ సొసైటీ వార్షికోత్సవ వేడుకలు



సాక్షిత ప్రతినిధి – తిరుపతి: బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ దశమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. రాష్ట్రంలో ప్రథమంగా 2014లో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రారంభించి నేటికి పది సంవత్సరాలు నుండి 11వ సంవత్సరంలో అడుగిడిన శుభసందర్భంలో బ్రాహ్మిన్ కార్పొరేషన్ ద్వారా ఏర్పడిన బ్రాహ్మణ కో–ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు సభ్యులు జరిగాయి. సొసైటీ లబ్ధిదారులు, కార్యవర్గం సభ్యులు, పూర్వపు గవర్నమెంట్ సభ్యులు, పుర ప్రముఖుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సొసైటీ పూర్వపు ఉపాధ్యక్షురాలు డాక్టర్ చిత్రపు స్వరాజ్యలక్ష్మి, పూర్వపు గవర్నింగ్ బాడీ మెంబర్స్ డాక్టర్ అర్జరపు సత్యనారాయణమూర్తి, ప్రముఖ దంత వైద్యురాలు వనజ గౌరీ శంకర్ విచ్చేసి కేకు కట్ చేసి సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వపు గవర్నింగ్ బాడి సభ్యులు, బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ప్రస్తుత బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు చిత్రపు హనుమంతరావు పర్యవేక్షణలో టీటీడీ పోటు సొసైటీ ప్రెసిడెంట్ మణికంఠ, బాల, వెంకటరమణ తదితర సభ్యులు, సొసైటీ సభ్యులు డిపాజిట్ దారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బ్రాహ్మణులకు చేస్తున్న సేవలకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కలపటపు బుచ్చిరాం ప్రసాద్ కి, బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# రుయా హెచ్.డి.సీ సభ్యునికి సన్మానం



సాక్షిత ప్రతినిధి – తిరుపతి: తిరుపతి లోని ప్రభుత్వ రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ (హెచ్.డి.సీ) సభ్యునిగా ఎంపికైన జనసేన నాయకుడు, "గీతం" ఇంటర్నేషనల్ స్కూల్ స్టాఫ్ అయిన మునస్వామిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ ఆర్టిఐ ఆఫీస్ లోఎఫ్ఆర్టిఐ జాతీయ అధ్యక్షులు ఎం. ప్రసాద్ , జాతీయ గౌరవ అధ్యక్షులు పి.చంద్ర మోహన్ సూచనల మేరకు, తిరుపతి ఫోరం ఫర్ ఆర్టిఐ నేషనల్ జాయింట్ సెక్రటరీ కె.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో ,ఆ శాఖ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే చంద్రశేఖర్ రాయల్ అధ్యక్షతన వివిధ విభాగాల నేతలకు, ఆక్టివ్ మెంబెర్స్ కు హ్యూమన్ రైట్స్, లోకాయుక్త ఆర్ టి ఐ యాక్ట్ మీద అవేర్నెస్ కల్పించారు. ఫోరం ఫర్ ఆర్టిఐ రాష్ట్ర, జిల్లా, పట్టణ, మండల కమిటీ నేతలు, ఆక్టివ్ మెంబెర్స్ అందరూ కూడా, వారు ఉన్న జిల్లాలలో, పట్టణ ప్రాంతాల్లో, వార్డులలో, విలేజెస్ లో సామాన్య ప్రజలకు ముఖ్యంగా ఆర్ టి ఐ చట్టం ఎలా ఉపయోగించుకోవాలి, గవర్నమెంట్ అధికారుల నుంచి వారికి కావలసిన సమాచారాన్ని 50 రూపాయల లోపల ఖర్చుతో ఎలా పొందవచ్చు, అది ప్రజల హక్కుగా అవేర్నెస్ ను, ఎవరి వంతుగా వారు, సామాజిక బాధ్యత గా తీసుకుని స్వచ్ఛందంగా , నీతి నిజాయితీ గా ప్రింట్, ఎలెక్ట్రానిక్, సోషల్ మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను ఎడ్యుకేట్ చేస్తూ, చైతన్య పరచడంలో ముందుండాలని నేతలు కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు ...



సాక్షిత : వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలు మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జ ఏనుముల రేవంత్ రెడ్డిజ ని శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి జ కేఆర్ నాగరాజు

## ఇంటింటా ప్రచారంలో బిఆర్ఎస్, టిడిపి సర్పంచ్ అభ్యర్థి : మెచ్చు లలిత



సాక్షిత :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మల్కారం గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్, టిడిపి బలపరిచిన మెచ్చు లలిత ఇంటింటా ప్రచారంలో బ్రేకులు లేని బుల్డోజర్ల దూసుకుపోతున్నారు.

నన్ను గెలిపిస్తే మండలంలో మన గ్రామ పంచాయతీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాను మీ ఇంటి ఆడబిడ్డగా మీ వద్దకు వచ్చాను. నన్ను ఆదుకోండి మన పంచాయతీ అభివృద్ధిని పరుగులు పెట్టిద్దాం అంటున్న మెచ్చులలిత ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్, టిడిపి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పేరెంట్స్ మీటింగ్ లో "పూర్వ" విద్యార్థికి సన్మానం



సాక్షిత ప్రతినిధి – తిరుపతి : తిరుపతిలో టీటీడీకి చెందిన శ్రీ గోవిందరాజస్వామి స్కూల్, గురువారెడ్డి మున్సిపల్ స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో "పూర్వ" విద్యార్థి అయిన ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో "మెగా పేరెంట్స్ మీటింగ్ "లను పండగ వాతావరణం లో జరుపుతోంది కూటమి ప్రభుత్వం అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి సాధిస్తాయి.

వారి మధ్య సమన్వయం కోసమే మెగా పేరెంట్స్ మీటింగ్ లు జరుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ చైర్మన్ సదాశివం, హెడ్మాస్టర్ టి.చంద్రయ్య, జనార్దన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈతమాకుల హేమంత్ యాదవ్, చిత్తూరు రవిశంకర్ యాదవ్, కార్పొరేటర్ అన్నా అనిత, సుదా, శంకర్ యాదవ్, రామారావు, కుళాయప్ప, డి.చంద్రశేఖ ర్ రెడ్డి, ఎస్ఎంసీలు అస్మిత్, ఆర్.లత, దీపిక, మంజుల పాల్గొన్నారు.

# ఆ వార్డులో..29 ఓట్లే

మద్దిరాల : మద్దిరాల మండలంలోని చిననెమిల గ్రామ ఆవాస ప్రాంతాలైన షట్‌రాంతండా, శామ్యూల్‌తండా, గుట్టకాడితండాలను కలిపి గత ప్రభుత్వం 2023 ఆగస్టులో నూతన గ్రామపంచాయతీగా గుట్టకాడితండాను ఏర్పాటు చేసి గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోనే అత్యల్ప ఓటర్లున్న ఒకటో వార్డుగా(శామ్యూల్‌తండా) పేరుపొందింది. ఈ వార్డులో పురుషులు 16, స్త్రీలు 13.. మొత్తంగా 29 మంది ఓటర్లు నమోదయ్యారు. 13 రేషన్‌కార్డులున్నాయి. ఇరవై ఏళ్ల క్రితం పెద్దనెమిల కొత్తతండాకు చెందిన బానోత్ శామ్యూల్ అనే అతను నివాసం ఏర్పాటు చేసుకోవడంతో శామ్యూల్ తండాగా ఏర్పాటైంది.

**.. మరి మీ ఇంట్లో..!**

తన ఇంటి ప్రధాన ద్వారం వద్ద ' మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు' అనే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు నారాయణపురానికి చెందిన ఎలకాని రామస్వామి. తాను ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నానని, ఉద్యోగానికి వెళ్లిన సమయంలో ఫోన్‌లో అభ్యర్థులు సంప్రదిస్తుంటే ఇబ్బందిగా మారి ఇలా చేసినట్లు వివరించారు. గ్రామాభివృద్ధికి కృషి చేసే వారికే తాము ఓట్లు వేస్తామని తెలిపారు.

**తీరు మారే..!**

కప్పుడు ఎన్నికలంటే గోడ మీద రాతలు, మైకు సెట్ల హోరు ఉండేది. స్థానిక సంస్థల ఎన్నికలలో ఇది ఎక్కువగా కన్పించేది. నామినేషన్లు వేసిన దగ్గర నుంచి ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తుతో చిన్న చిన్న వాహనాల్లో ఊరంతా ప్రచారంతో ఊదర గొట్టేవారు. ప్రస్తుతం కాలం మారింది. పల్లె పోరులోనూ సామాజిక మాధ్యమాలదే పైచేయి అవుతోంది. పార్టీల వారీగా గ్రూపులు ఏర్పాటు చేసి తమ పార్టీ చేసే పనులను, తాను గెలిస్తే చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో సామాజిక మాధ్యమాలకు ఇన్‌ఛార్జీలను సైతం నియమించుకున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఈ పరిస్థితి కన్పిస్తోంది. నామినేషన్ల తేదీల ప్రకటన, ఏరోజు ఏ వార్డులో ఎలాంటి ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారనేది గ్రూపులలోనే వైరల్ చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

సాక్షిత వనపర్తి : బాలలకు ఏదైనా సమస్య తలెత్తినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు కాల్ చేయాలని చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ రాజేష్ సూచించారు మామిడిమాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1098 సేవలపై అవగాహన కల్పించారు. హింసా, దోపిడీ, బాలల అక్రమరవాణ రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికీ



జీవితంపై సరైన అవగాహన లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని జాతీయ సంపద అయిన చిన్నారుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బాలికలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, భ్రూణహత్యల నివారణకు పాటుపడాలన్నారు. బాలల రక్షణే ధ్యేయంగా చైల్డ్ హెల్ప్ లైన్ పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీపిఎస్ ఔట్ రీచ్ వర్కర్ నరేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నప్ప ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గన్నారు.

## రైతుల సమస్యను పరిష్కరించిన ప్రశాంతమ్మ

**ఆవుల వాసు టిడిపి లీడర్**

సాక్షిత : దిత్వ తూఫాన్ కారణం గా.. రామతీర్థం పంచాయతీ లోని, రైతులు పంట పొలాలు నీట మునిగి, రైతులు అందరు తీవ్ర మైన ఇబ్బందులు పడుతున్న కారణం గా ఆ సమస్య ను మన టిడిపి సీనియర్ లీడర్ ఆవులు వాసుకి తెలియజేయగా ఆయన వెంటనే కోవూరు నియోజకవర్గం శాసన సభ్యురాలు, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



దృష్టి కి తీసుకొని వెళ్ళగానే, తక్షణమే స్పందించి ఈరోజు, (జె సి బి) ని పంపించి, ఎల్లవ కాలువ, పూడిక తీత మరియు దేవస్థానం కోనేరు కి కొత్తగా తూములు ఏర్పాటు చేయడం జరిగింది, పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల వాసు , స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక రైతులు అందరు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై అదుపు తప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన కారు




సాక్షిత : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట మండల పరిధిలోని నారంవారిగూడెం గ్రామంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఓ స్విఫ్ట్ కారు ప్రమాదానికి గురైంది. జాతీయ రహదారిపై వెళుతున్న కారు అదుపుతప్పి పక్కనే ఉన్న ఇంట్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు ఇది చూసిన స్థానికులు తెలిపారు. ఈ కారు డ్రైవరు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదానికి ఓవర్ స్పీడ్ కారణమని స్థానికులు తెలిపారు

## ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ ను వెంటనే అమలు చేయాలి

**సాహితి కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్**

సాక్షిత వనపర్తి :బీసీల రిజర్వేషన్ కోసం ప్రాణ త్యాగం చేసిన ఈశ్వరాచారి ఆత్మ శాంతించాలంటే వెంటనే ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణ పాలిటెక్నిక్ ప్రాంగణంలో బీసీ సంఘాల నాయకులు ఈశ్వరాచారికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా బిసి కులాల



వారు అణగదొక్కబడుతూనే ఉన్నారని ఆనేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం నలభై రెండు శాతం రిజర్వేషన్లు ను అమలు పరుస్తామని నేడు ఆ మాట మరచి ప్రభుత్వం వ్యవహరించడం సబబు కాదని పార్లమెంటులో తొమ్మిదవ అధికరణం ద్వారా బీసీ వర్గాలకు న్యాయం చేయాలని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈనాటి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ న గట్టు యాదవ్,ఉంగ్లం తిరుమల్ ,బిసి ,ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మధు,కుర్మయ్య,గంధం నాగరాజు పాల్గొన్నారు.




# ఇష్టపడి చదివితే ఏ కష్టం ఉండదు

## స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం

## మన్యం జిల్లా బామిని పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో సీఎం చంద్రబాబు

పార్వతీపురం మన్యం జిల్లా, డిసెంబరు5 : చదువులో వెనుకబడిన పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చదివారని.. రాష్ట్రంలోని విద్యార్థులను కూడా అదే స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. లోకేశ్ కోసం తాను ఎప్పుడూ స్కూలుకు వెళ్లలేదని చెప్పుకొచ్చారు. ఏపీ విద్యశాఖలో నూతన ఒరవడి సృష్టిస్తానని లోకేశ్ అన్నారని.. ఈ విషయంలో తాను ఆశీర్వదించానని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్‌ను ఇవాళ(శుక్రవారం) నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. తమ ప్రభుత్వంలో అత్యాధునిక విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ఉపాధ్యాయుల్లో నైపుణ్యాలు పెంపొందించడానికి విదేశాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వారి ద్వారా దశల వారిగా.. ఉపాధ్యాయులు అందరికీ.. ప్రపంచ స్థాయి విద్యపై శిక్షణ ఇస్తామని తెలిపారు. గతంలో ఉపాధ్యాయులను అనేక వేధింపులకు గురి చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయులను గౌరవించడమే ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించటంతో పాటు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతామని వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు. జగన్ హయాంలో విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని.. ఆ పరిస్థితిని తమ ప్రభుత్వంలో చక్కదిద్దామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో స్పష్టమైన విధానంతో ముందుకెళ్తున్నామని వివరించారు. కేంద్రంలో వికసిత్ భారత్ తీసుకువస్తే రాష్ట్రంలో స్వర?ద్రా నినాదంతో ముందుకెళు_న్నామని తెలిపారు. భవిష్యత్‌లో పిల్లలు, ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి, ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుతారని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో వినూత్నమైన మార్పులు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ముస్తాబు కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి తీసుకువచ్చారని కొనియాడారు. ముస్తాబు కార్యక్రమాన్ని రాష్ట్రంలో అన్ని పాఠశాలలు, కళాశాలల్లో తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం వినూత్నమైన ఆలోచనలతో ముందుకెళ్తున్నారని.. నూతన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని ప్రశంసించారు. ఈ ఏడాది జనవరిలో స్టూడెంట్ ఇన్నోవేషన్ సమ్మిట్ నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**ఏపీలో విద్యా వ్యవస్థను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: లోకేశ్...** విద్యార్థులు నైతిక విలువలు అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలు అంటే తనకు చాలా ఇష్టమని.. అందుకే సీఎం చంద్రబాబును అడిగి విద్యాశాఖను తీసుకున్నానని ప్రస్తావించారు. తనకు పేరెంట్స్ మీటింగ్స్ అంటే చాలా భయమని పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ ఇవాళ(శుక్రవారం) నిర్వహించారు. మన్యం జిల్లా బామినిలో పాల్గొని ప్రసంగించారు మంత్రి నారా లోకేశ్. ఈ సందరరేగా ఆంధ్రకేసరి విద్యార్థి దశను ప్రస్తావించారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా రచయిత కారా మాస్టరు (కాళీపట్నం రామారావు) సేవలను కొనియాడారు. తాను చదువుకున్నప్పుడు ఎప్పుడూ తన తల్లిదండ్రులు పేరెంట్స్ మీటింగ్‌కు రాలేదని చెప్పుకొచ్చారు. పిల్లలు, తల్లిదండ్రుల త్యాగాలను మరవకూడదని సూచించారు. తల్లి ప్రేమ, తండ్రి త్యాగం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. తల్లికి చెప్పలేని ఏ పని కూడా చేయకూడదని సూచించారు. మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు మంత్రి నారా లోకేశ్. పాఠ్యపుస్తకాల్లోనూ.. కవర్ పేజీల్లో ఎక్కడ కూడా మహిళలు ఇంటి పని చేస్తున్న చిత్రాలు ప్రచురించకుండా తగ్గించామని చెప్పుకొచ్చారు. 906 పాఠశాలల్లో అనేక విద్యా సంస్కరణలు తీసుకువచ్చామని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత తీసుకువచ్చామని పేర్కొన్నారు. లీప్ యాప్ ద్వారా పిల్లల ప్రగతి, హాజరు, ఇతర విషయాలన్నీ తల్లిదండ్రులు తెలుసుకునే సదుపాయం కల్పించామని వివరించారు. 2029 నాటికి ఏపీలో విద్యావ్యవస్థను దేశంలోనే ప్రథమ స్థానానికి తీసుకువస్తానని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.




పల్నాడు జిల్లా: చిలకలూరిపేట ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించాలన్న మంత్రి లోకేష్ ఆలోచన అదుతేమని డిప్యూటీ సీఎం ప్రసంసించారు. మైలవరపు కృష తేజ తాతగారు గుండయ్య పేరుతో కూడలి ఉండటం ఆయన సేవా నిరతిని గుర్తు చేసిందన్నారు. అప్పట్లో పెద్దలు పాఠశాలలకు స్థలాలు ఇచ్చేవారని, కానీ ఇప్పుడు కొందరు స్థలాలు లాక్కుంటున్నారని అగ్రహాం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్ పలు కీలక విషయాల గురించి మాట్లాడారు. పిఠాపురంలో విద్యార్థుల మధ్య చిన్న గొడవను కులాలకు అంటగట్టారని మండిపడ్డారు. కేరళలో తల్లిదండ్రుల సంఘాలు చాలా బలంగా ఉంటాయని, క్రియాశీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి సమావేశాల కారణంగా పిల్లల బలాబలాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.

గురువును దైవంగా భావించే అరుదైన సంస్కృతి మనదని, తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులే మనల్ని ఎక్కువగా ప్రభావితం చేస్తారని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం 67 లక్షల మందికి అందించినట్లు తెలిపారు. పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ చాలా అదుతేంగా ఉందని, వారు తయారు చేసిన పరికరాలు నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.

# అమరావతి ఓఆర్ఆర్.. ఇంకో ఏడాది ఆగాల్సిందే.!




విజయవాడ : అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)కు రూపొందించిన ఆర్థిక ప్రతిపాదనలు.. తుది అనుమతుల కోసం ప్రస్తుతం పీపీపీ అప్రైజల్ కమిటీ దృష్టికి వెళ్లాయి. ఇక్కడ ఓఆర్ఆర్ ప్రాజెక్టుపై అధ్యయనం జరుగుతోంది. అనుమతులు ఇచ్చాక.. కేంద్ర క్యాబినెట్ దశకు చేరుకుంటుంది. అక్కడి నుంచి అనుమతులు రావడం లాంఛనమే. ఈలోగా సమాంతరంగా కొన్ని ప్రక్రియలు ముగించాల్సి ఉంది.

**3ఏ ప్రతిపాదనలు కొలిక్కి..** ఓఆర్ఆర్‌కు సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో 3ఏ ప్రతిపాదనలు దాదాపు కొలిక్కి వచ్చాయి. ఎన్టీఆర్ జిల్లా పంపిన 3ఏ ప్రతిపాదనలు తప్పులుగా ఉండటం వల్ల వాటిని ఎన్‌హెచ్ అధికారులు వెనక్కి పంపారు. వాటిని సరిచేసిన రెవెన్యూ యంత్రాంగం తిరిగి ఎన్‌హెచ్‌కు పంపింది. కృష్ణా జిల్లా నుంచి కూడా దాదాపు 3ఏ ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. వీటిని పరిశీలించాక ఎన్‌హెచ్ అధికారులు గ్రీన్ సిగ్నల్ ఇస్తారు. రెండు జిల్లాల యంత్రాంగాలు స్థానికంగా గెజిట్ నోటిఫికేషన్లను విడుదల చేస్తాయి. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో గెజిట్ నోటిఫికేషన్‌ను అప్లోడ్ చేస్తాయి. ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణ కోసం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. వెబ్ పోర్టల్లో అప్లోడ్ చేసినప్పటి నుంచి 21 రోజుల్లో ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి.

ఆ తర్వాత జాయింట్ కలెక్టర్లు.. అభ్యంతరాలు వ్యక్తం చేసిన వారికి నోటీసులిచ్చి విచారణకు పిలుస్తారు. వారి నుంచి సమాచారం సేకరించటం పూర్తయ్యాక... రెవెన్యూ, ఎన్‌హెచ్ వర్గాలు జాయింట్ సర్వే నిర్వహిస్తాయి. అభ్యంతరాల ప్రకారం క్షేత్రస్థాయిలో ఉన్న అంశాలను గుర్తిస్తారు. ఇలా అభ్యంతరాలన్నింటినీ పూర్తిచేశాక.. గెజిట్లో పేర్కొన్న నిర్దేశిత భూములకు సరిహద్దు రాళ్లు పాతుతారు.

**తుది గెజిట్ నోటిఫికేషన్ ఎప్పుడు?...** ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 140 మీటర్ల వెడల్పుతో మొత్తం 5 వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. ఓఆర్ఆర్ కోసం 5 వేల ఎకరాల్లో 140 మీటర్ల వెడల్పునకు తగినట్టుగా సరిహద్దు రాళ్లను వేస్తారు. ఇలా మొత్తం అలైన్‌మెంట్ పరిధిలో సరిహద్దు రాళ్లను వేశాక తుది గెజిట్ నోటిఫికేషన్‌ను మొత్తంగా 5 జిల్లాల పరిధిలో ఇస్తారు.

ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యేందుకు దాదాపు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు. అప్పటికి గానీ ప్రతిపాదిత భూములు ఎన్‌హెచ్ స్వాధీనం చేసే అవకాశం ఉంటుంది. ఒకవేళ కోర్టు కేసులు ఎదురైతే కొంత కాలయాపన కూడా జరగొచ్చు.

**అనుమతులు అనేకం..** తుది గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చాక టెండర్ల ప్రక్రియకు వెళ్లడానికి మరికొంత సమయం పడుతుంది. అమరావతి ఓఆర్ఆర్ గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ కాబట్టి పర్యావరణ అనుమతులు తీసుకోవాలి. పర్యావరణ అనుమతులకు సంబంధించి కూడా ప్రజాభిప్రాయ సేకరణ జరపాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు మరికొంత సమయం పడుతుంది. దీంతో పాటు కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ భూములు ఓఆర్ఆర్ పరిధిలోకి వస్తున్నాయి. అటవీ శాఖ క్లియరెన్స్‌లు కూడా తీసుకోవాలి. ఎంత అటవీ విస్తీర్ణం పోతుందో.. అంతమేర ప్రత్యామ్నాయంగా అడవిని అభివృద్ధి చేయాలి. అనంతరం హైటెన్షన్ ట్రాన్స్‌మిషన్ టవర్ల మార్పిడి జరగాలి. ఇవన్నీ పూర్తయ్యాక మాత్రమే టెండర్ల దశకు వెళ్తుంది. కాబట్టి.. కనిష్ఠంగా ఏడాది సమయం, గరిష్ఠంగా రెండేళ్లకు పైగానే ఓఆర్ఆర్ శ్రీకారానికి సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది.

## 'అప్పుల తిప్పలు'.. పాక్ విమానాలకు సైన్యం రెక్కలు..

పాకిస్థాన్ అంటే రోగ్ కంట్రీ.. అక్కడ ఏ వ్యవస్థ కూడా సక్రమంగా నడవదు. అందుకే అన్ని దేశాలకు సైన్యం ఉంటే.. సైన్యానికే ఒక దేశం ఉంది.. దాని పేరు పాకిస్థాన్ అని సెటైర్ వేస్తుంటారు. ఇప్పుడు చెప్పుకోబోయే విషయం చూస్తే అది నిజమే అనిపిస్తుంటుంది. కొన్నేళ్లుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది పాక్. దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. దీంతో అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)ను పదేపదే నిధులు అడుగుతోంది. అయితే.. అలాంటి సంస్థలు ఏవీ ఉత్తిగా నిధులు ఇవ్వవు కదా..? కొన్ని ఆర్థిక సంస్కరణలను సూచించి.. అవి చేపడితేనే తాము రుణం ఇస్తామని చెబుతాయి. ఇలా ఐఎంఎఫ్ చెప్పిన మేరకు పాకిస్థాన్ అంతర్జాతీయ ఎయిర్ లైన్స్ (పీఐఏ)ను అమ్మేసేందుకు సిద్ధమైంది. సహజంగా మిగతా దేశాల్లో అయితే ఇంత పెద్ద డీల్ ను సొంతం చేసుకునేందుకు కార్పొరేట్ సంస్థలు పోటీ పడతాయి. కానీ, అది పాకిస్థాన్ కదా.. పీఐఏను కొనేందుకు ఫౌజీ ఫర్టిలైజర్స్ కంపెనీ




బిడ్డింగ్ వేసింది. ఈ సంస్థ.. పాక్ సైన్యం ఆధీనంలోని ఫౌజీ ఫౌండేషన్ కు చెందినది కావడం గమనార్హం.

**20 కంటే ఎక్కువసార్లు అప్పులు..** భారత్ కంటే ఒక్క రోజు ముందు 1947 ఆగస్టు 14న ఏర్పాటైంది పాకిస్థాన్. ఆ తర్వాత 11 ఏళ్ల నుంచి (1958) చూస్తే పాక్ ఐఎంఎఫ్ నుంచి 20 కంటే ఎక్కువసార్లు రుణం తీసుకుంది. రెండేళ్ల కిందట దాని ఆర్థిక వ్యవస్థ దారుణంగా పతనమైంది. కుప్పలుగా రుణాలు, భారీ రక్షణ వ్యయమే దీనికి కారణం. గత ఏడాది ఏడు బిలియన్ డాలర్ల రుణం ఇచ్చేందుకు ఐఎంఎఫ్ ఒప్పుకొంది. బిలియన్ డాలర్లు ఇచ్చేయగా.. షరతులతో మిగతావీ ఇస్తామని పేర్కొంది. ఈ షరతుల్లో పాకిస్థాన్ ఎయిర్ లైన్స్ అమ్మకం కూడా ఒకటి కావడం గమనార్హం.

**20 ఏళ్లలో తొలి ప్రైవేటీకరణ..** ఏకంగా విమానయాన సంస్థనే ప్రైవేటీకరణ చేస్తున్న పాక్ ప్రభుత్వం.. ప్రైవేటీకరణతో ఈ ఏడాది 8600 కోట్ల పాక్ రూపాయిలను ఆర్జించాలని చూస్తోంది. ఈ నెల 23న బిడ్డింగ్ జరగనుంది. చివరి రౌండ్ బిడ్డింగ్ లో వచ్చినదాంట్లో 15 శాతం ప్రభుత్వానికి, 85 శాతం పీఐఏకు వెళ్తాయి. ఫౌజీ ఫౌండేషన్ పరిధిలో పనిచేసే 35కు పైగా అనుబంధ కంపెనీల్లో ఫౌజీ ఫర్టిలైజర్స్ ఒకటి. 1954లో ఏర్పాటైన ఈ టస్టు పాక్ సైన్యం ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తుంది. కాబట్టి బిడ్డింగుల్లో పోటీ ఉండదు. పేరుకు పీఏఐ టెండర్లకు నాలుగు కంపెనీలు బిడ్డింగ్ వేసినా, ఫౌజీ ఫర్టిలైజర్స్ కే దక్కుతుందని అంటున్నారు.

## జెయింట్ కందహార్.. నిజంగానే వున్నారా.. వెలుగులోకి వచ్చిన ఫోటోలు!



జెయింట్ కందహార్.. గత కొన్ని దశాబ్దాలుగా ఎక్కువగా వినిపిస్తున్న పేరు జెయింట్ కందహార్. ఎక్కువగా గుహలో ఉంటాయని , నరమాంస భక్షకులు అని ఎప్పటినుంచో వార్తలు వెలువడుతున్న విషయం తెలిసిందే. ఎర్రటి జుట్టు.. భారీ దేహం.. 12 అడుగుల ఎత్తు కలిగి.. మానవ రూపాన్ని కలిగిన జీవిగా వీటిని పరిగణిస్తారు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ పర్వతాలలో అమెరికా సైనిక సిబ్బంది వీటిని ఎదుర్కొంది అని అప్పట్లో కథనాలు కూడా వెలువడ్డాయి. అంతేకాదు వీటి గురించి బయట సమాజానికి తెలిస్తే ప్రజలు భయాందోళనలకు గురవుతారని.. ఆ కారణంగానే అమెరికా సైనిక సిబ్బంది వీటి గురించి ఎక్కడ అధికారికంగా ప్రస్తావించలేదు అని కూడా అప్పట్లో వార్తలు వినిపించాయి.. అయితే నిజంగానే ఈ జెయింట్ కందహార్ లు ఉన్నాయా ? లేక కల్పిత కథలా? అనే విషయం మాత్రం ఎప్పటికప్పుడు మిస్టరీగానే మిగిలిపోతోంది. దీనికి తోడు ఇప్పుడు మరొకసారి ఈ జెయింట్ కందహార్ కు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు వైరల్ అవుతున్న ఈ ఫోటోలను బట్టి చూస్తే ఇవి కూడా నిజం కాదు అని స్పష్టం అవుతుంది. ఇదిలా ఉండగా మరోవైపు ఈ జెయింట్ కందహార్ గురించి ఒక స్టోరీ ఎప్పటికప్పుడు వినిపిస్తూ ఉంటుంది. విషయంలోకి వెళ్తే.. ఒక ఫేమస్ అమెరికన్ రేడియో షో అయిన ' కోస్ట్ కోస్ట్' హోస్ట్ స్టీవెన్ క్వెల్ ఏం చెప్పారంటే.." 2002 లో అమెరికా ఆర్మీ గ్రూపు సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టింది. అందులో భాగంగానే ఆఫ్ఘనిస్తాన్ పర్వతాలలో సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా.. ఆ ఆర్మీ బృందం సడన్ గా కనిపించకుండా పోయింది. చాలా రోజులవుతున్నా.. ఈ కనిపించకుండా పోయిన గ్రూప్ నుంచి ఎటువంటి సమాచారం లభించలేదు. దీంతో యుఎస్ ఆర్మీ అధికారులు ఈ గ్రూపు పై ఏదో అటాక్ జరిగిందని భావించి.. ఈ గ్రూపును కనిపెట్టడానికి ఒక స్పెషల్ టాస్క్ ఫోర్సును పంపించింది. ఈ స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఆఫ్ఘనిస్తాన్ పర్వతాలలో తప్పిపోయిన బృందం గురించి వెతుకుతూ ఉండగా అక్కడ వారికి ఒక అనుకోని దృశ్యం ఆశ్చర్యానికి గురిచేసిందట. అక్కడ తప్పిపోయిన బృందం శరీర కళేబరాలు, వారి ఆయుధాలు చెల్లాచెదురుగా పడి ఉండడం చూసి స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారట. అయితే ఆ బృందం గుహ లోపలికి వెళ్లడానికి ప్రయత్నం చేయగా.. సుమారుగా 12 నుండి 15 అడుగుల మానవ శరీరం కలిగిన ఒక జీవి బయటకు రావడం చూసి విస్తుపోయారట. ఈ జీవి రెండు వరుసల పళ్ళను కలిగి ఉండి, ఒక్కొక్క చేతికి 6 వేళ్లను కలిగి ఉండడమే కాకుండా ఎర్రటి జుట్టు, భారీ ధృడ శరీరాన్ని కలిగి ఉందట. అంతేకాదు ఇది మనుషుల చర్మాన్ని తన శరీరంపై కప్పుకున్నట్లు కూడా వారు గుర్తించారు. ఈ జీవి వీరిని చూడగానే వీరిపై దాడి చేసే ప్రయత్నం చేయగా.. 30 సెకండ్ల పాటు జీవి తలపై టాస్క్ ఫోర్స్ తమ ఆయుధాలను ఉపయోగించి కాల్పులు జరపడంతో అక్కడికక్కడే మరణించినట్లు సమాచారం. ఇకపోతే ఒక హెలికాప్టర్ సహాయంతో ఈ బృందం అమెరికాకు ఈ జీవిని తరలించారట. అయితే ఇలాంటివి ఉన్నట్లు బయట ప్రపంచానికి తెలిస్తే ప్రజలు భయాందోళనకు గురవుతారని.. ఆ కారణంగానే ఈ విషయం గురించి ఎక్కడా చెప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. టాస్క్ ఫోర్స్ తో ప్రత్యేకంగా సంతకాలు కూడా ఆ ప్రభుత్వం తీసుకున్నట్లు" సమాచారం. అయితే ఈ విషయాలు 2016లో ఒక ఆర్మీ వ్యక్తి బయటపెట్టారు. అప్పట్నుంచి దీనికి సంబంధించిన ఏదో ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంది. అయితే దీనిపై నిజా నిజాలు బయటకు రాలేదు. పైగా ఎవరూ కూడా ఈ జెయింట్ కందహారు ఉన్నట్లు ఎక్కడ అధికారికంగా ప్రస్తావించలేదు. కానీ ఇది మాత్రం ఒక కల్పిత కథగానే మిగిలిపోవడం జరిగింది. ఇలాంటి సమయంలో తాజాగా ఇప్పుడు మరొకసారి గుహ నుండి జెయింట్ కందహార్ బయటకు వస్తున్నట్లు కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుండడంతో ప్రజలు దీని గురించి తెలుసుకోవడానికి ఆసక్తి కనుబరుస్తున్నారు. ఇకపోతే చివరిగా.. పూర్తి పరిశోధన తర్వాత తేలింది ఏమిటంటే ఇది కేవలం కల్పితం మాత్రమే.. ఇందులో ఎలాంటి నిజం లేదు. కాకపోతే సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు వస్తే మాత్రం వీటి గురించి తెలుసుకోవాలనే తపన అందరిలో ఉంటుంది. అయితే ఇది కేవలం అధునాతన టెక్నాలజీతో రూపొందించిన కల్పితం మాత్రమే.

## జైషే మహిళా ఉగ్రవాదులు.. 5 వేలు.. రూ.500.. 40 ని. ఆత్మాహుతి క్లాసులు

ఇప్పటివరకు పురుష ఉగ్రవాదులే ఎక్కువగా ఉన్నారు. మహిళలూ కొందరు ఉగ్రవాదం బాట పట్టినా.. ఆ సంఖ్య తక్కువే. కానీ, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న భయంకర ఉగ్రసంస్థ జైషే మొహమ్మద్ ఏకంగా మహిళలతో ఆత్మాహుతి దళం (బ్రిగేడ్) ఏర్పాటు చేసింది. పురుషులను మించిన ఉన్మాదులుగా.. భయంకర ఉగ్రవాద సంస్థలు ఐసిస్, ఎల్టీటీఈల తరహాలో ఆత్మాహుతి దాడులకు పాక్ ప్రేరేపిత జైషే మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రణాళికలు రచిస్తోంది. అయితే, ఇందులో సభ్యులు పురుషులు కాదు మహిళలు కావడం గమనార్హం. కఠిన శిక్షణలో మగవారికి ఏమాత్రం తీసిపోని విధంగా మహిళలను ఉసిగొల్పుతోందని కథనాలు వస్తున్నాయి. దీని వెనుక ఉన్నది ఎవరో కాదు. జేషే మొహమ్మద్ వ్యవస్థాపకుడు, మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ మసూద్ అజహర్ సోదరి సాదియా. ఆపరేషన్ సిందూర్ లో మసూద్ కుటుంబంలోని 10 మందిని భారత భద్రతా దళాలు మట్టుబెట్టాయి. చనిపోయిన వారిలో సాదియా భర్త కూడా ఉన్నాడు. ఆ పగతోనే సాదియాను మహిళా బ్రిగేడ్ కు సారథిని చేసినట్లు కనిపిస్తోంది. ఇం



దులోని సభ్యులు కేవలం భర్త, కుటుంబంలోని పురుషులతో తప్ప వేరే వారితో మాట్లాడేందుకు వీల్లేదు. దీన్నిబట్టే నిబంధనలు ఎంత కఠినంగా ఉన్నాయో తెలుస్తోంది. ఇక మహిళా బ్రిగేడ్ లో చేరేందుకు రూ. 500 విరాళం తీసుకుంటున్నారు. మొత్తం 5 వేల మంది సభ్యులుగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు రోజూ 40 నిమిషాలు సాగే జైషే మహిళా బ్రిగేడ్ ఆన్ లైన్ క్లాసులకు అఫీరా బాబీ నాయకత్వం వహిస్తోంది. ఈమె ఉగ్రవాది ఉమర్ ఫరూఖ్ భార్య. జేషేలో టాప్ కమాండర్ అయిన ఉమర్ 2019లో జరిగిన కశ్మీర్ ఎన్ కౌంటర్ లో చనిపోయాడు.

**ఆపరేషన్ సిందూర్ దెబ్బకు..** కశ్మీర్ లోని పెహల్గాంలో అమాయక ప్రజలను కాల్చిచంపిన ఉగ్రవాదుల పనిపట్టేందుకు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో భావల్పూర్ లోని జైషే మొహమ్మద్ హెడాఫీస్ పై భారత్ బాంబులు వేసింది. మసూద్ కుటుంబంలోని 10 మందిని హతమార్చింది. ఈ దారుణ దెబ్బతో ఆ సంస్థ పంథా మార్చినట్లు కనిపిస్తోంది. అందులో భాగమే జేషే మహిళా బ్రిగేడ్.

**ఎర్రకోట పేలుడు దుర్మార్గంలోనూ పాత్ర..** గత నెలలో ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడులో జైషే మహిళా విభాగం పాత్ర ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ దారుణంలో కీలక పాత్రధారి డాక్టర్ షాహిన్ షాహిద్. జైషే మహిళా విభాగం జమాల్ ఉల్ మొమినాత్ లో ఈమె సభ్యురాలు. రెండు నెలల నుంచి భావల్పూర్ లో జైషే మహిళా బ్రిగేడ్ నియామకాలు మొదలయ్యాయి. 5 వేల మంది చేరగా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ముజఫరాబాద్ నుంచి పాక్ ప్రధాన నగరం కరాచీకి చెందినవారి వరకు వీరిలో ఉండడం గమనార్హం.



# మేం తటస్థం కాదు.. శాంతి పక్షం

భారతదేశం తటస్థంగా లేదని శాంతిపక్షాన ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. పుతిన్, రష్యా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన ఆయన.. ఉక్రెయిన్ సంక్షోభం ప్రారంభమైన దగ్గరి నుంచి తమ రెండు దేశాలు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాయని వెల్లడించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రతి విషయాన్ని తమకు వెల్లడించారని, పుతిన్ ప్రభుత్వం భారత్‌పై విశ్వాసం ఉంచిందని మోదీ ఈ భేటీ సందర్భంగా వెల్లడించారు. చర్చలు, శాంతియుతంగా వివాదాల పరిష్కారంపై భారత్ నిబద్ధతను పునరుద్ఘాటించారు. రెండు దేశాల మధ్య నమ్మకం అనేది ఒక గొప్ప బలంగా ఉందని పేర్కొన్నారు. దేశాల సంక్షేమం శాంతి మార్గంలోనే ఉందని, ఇరువురం కలిసి ప్రపంచాన్ని ఆ మార్గంలో నడిపిద్దామని వ్యాఖ్యానించారు. ఇటీవలికాలంలో జరుగుతోన్న ప్రయత్నాలతో ఈ ప్రపంచం మరోసారి శాంతి దిశగా తిరిగి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తమ చిరకాల స్నేహం.. పుతిన్ వ్యూహాత్మక విజన్‌ను ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడారు. భారత్, ప్రధాని మోదీ నుంచి లభించిన ఆత్మీయ స్వాగతం గురించి ప్రస్తావించి, కృతజ్ఞతలు తెలియజేశారు. రెండు దేశాల బంధం దశాబ్దాల క్రితమే పెనవేసుకుందన్నారు. ఉక్రెయిన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించిన వివరాలను భారత్‌తో షేర్ చేసుకున్నామని అన్నారు.



# భామినిలో విద్యార్థులతో ముచ్చటించిన చంద్రబాబు

**భామిని: పార్వతీపురం మన్యం జిల్లా భామినిలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. మెగా పీటీఎంలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం.. భామిని ఆదర్శ పాఠశాలను సందర్శించారు. రాష్ట్ర సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో రూపొందించిన ప్రాథమిక నమూనా తరగతి గదిని సీఎంతో పాటు మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. విద్యార్థుల మధ్య సీఎం, మంత్రి కూర్చొని వారితో ముచ్చటించారు. తరగతి గదిలో బోధన, తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.**




# మరో విమానానికి బాంబు బెదిరింపు.. అధికారులు అలర్ట్

హైదరాబాద్, డిసెంబరు5 : ఎమిరేట్స్ విమానానికి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపుతోంది. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దుబాయ్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఎమిరేట్స్ విమానంలో బాంబు పెట్టినట్లు ఆగంతకులు బెదిరించారు. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమిరేట్స్ విమానం అత్యవసర ల్యాండింగ్‌కు ఏర్పాటు చేశారు. EK-526 విమానాన్ని పేల్చేస్తామంటూ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆగంతకులు మెయిల్ పంపించారు. వెంటనే అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో తనిఖీలు చేపట్టారు. మరోవైపు బాంబు స్క్వాడ్, పోలీసులు ఎయిర్‌పోర్టు పరిసరాలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. బాంబు బెదిరింపు విషయం బయటకు రావడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయితే, గతంలోనూ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. అసలు ఈ బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు..? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు పరిధిలో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు.

**ఆందోళన...** మరోవైపు.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 92 ఇండిగో విమానాలు రద్దు అయ్యాయి. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టులో ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

ముందుగా బుక్ చేసుకున్నసర్వీసుల రద్దుపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొచ్చి వెళ్లాల్సిన విమానాల ఆలస్యంతో అయ్యప్ప స్వాములు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బోర్డింగ్ గేటు దగ్గర బైఠాయించి అయ్యప్ప స్వాములు నిరసన వ్యక్తం చేశారు.




# జగన్.. వివేకా హత్యతో సంబంధం లేదని అంగీకరించగలరా?: మంత్రి సంధ్యారాణి

అమరావతి: గత ప్రభుత్వంలో తప్పులు చేసి మమ్మల్ని విమర్శిస్తారా అని మంత్రి సంధ్యారాణి ప్రశ్నించారు. పదేపదే అబద్ధాలు ఆడటం మాజీ సీఎం జగన్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. వైకాపా హయాంలో బకాయిలుగా ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, డైట్ బిల్లులు తామే చెల్లించామన్నారు. భోజనం, యూనిఫాం, పుస్తకాలు, కాస్మోటిక్స్ పిల్లలకు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. “వివేకా హత్యతో సంబంధం లేదని మీరు అంగీకరించగలరా? తల్లి, చెల్లిని ఇంట్లోంచి గెంటేసింది మీరు కాదా? గిరిజనుల మరణాలపై శవ రాజకీయాలు చేస్తున్నారు. గిరిజనులను చులకన చేసి అబద్ధాలు మాట్లాడితే ఊరుకోం. పరకామణి కేసులో చోరీ జరిగింది రూ.75 వేలే కదా అని జగన్ అంటున్నారు. రూ.75 వేలు అయితే దొంగతనం చేయవచ్చా?” అని సంధ్యారాణి నిలదీశారు.



# ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి.. దాన్ని వెలికితీయాలి: పవన్‌కల్యాణ్

చిలకలూరిపేట రూరల్: నేటితరం విద్యార్థుల ఆలోచనలు, ప్రవర్తనే మన దేశ భవిష్యత్తును నిర్దేశిస్తాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి విద్యార్థిలోనూ నిగూఢమైన శక్తి దాగి ఉంటుందని.. దాన్ని వెలికితీసి విద్యార్థులను ప్రతిభావంతులుగా తయారు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట శ్రీ శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్–టీచర్ మీటింగ్ (పీటీఎం)కు పవన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. చదువే బలమైన ఆయుధమని.. లక్షలాది మెదళ్లను కదిలించే శక్తి విద్యకు మాత్రమే సాధ్యమని పవన్ అన్నారు. గురువును దైవంగా భావించే సంస్కృతి మనదని చెప్పారు. పిల్లల జీవితాలను ఉపాధ్యాయులే ఎక్కువ ప్రభావితం చేస్తారన్నారు. పాఠశాలలో సరైన గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్ లేని విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్.. పూర్తిస్థాయి గ్రంథాలయంతో పాటు 25 కంప్యూటర్లను తన సొంత ఖర్చుతో సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఆడుకునేందుకు సరైన గ్రౌండ్ లేదని విద్యార్థులు చెప్పడంతో అందుకు తగిన స్థలం చూడాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు నాయకులు పాఠశాలల కోసం భూములు ఇచ్చేవారని.. ఇప్పుడు



భూములు లాక్కోవడం వల్లే క్రీడా మైదానాలు లేకుండాపోయాయని ఈ సందర్భంగా పవన్ వ్యాఖ్యానించారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇలాంటి సమావేశాలు ఎప్పుడు జరగలేదన్నారు. పవన్ కల్యాణ్‌తో 1998లో సినిమా తీయాలని భావించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లోకి రావడంతో అది సాధ్యం కాలేదన్నారు.




# ఇండిగో గందరగోళం: మరో 400 విమాన సర్వీసులు రద్దు

దిల్లీ/బెంగళూరు/హైదరాబాద్: నిర్వహణపరమైన లోపాల కారణంగా దేశీయ విమానయాన సంస్థ ఇండిగో విమాన సర్వీసులకు ఆటంకం కలగడంతో ప్రయాణికుల పడిగాపులు కొనసాగుతూనే ఉన్నాయి. మూడు రోజులు గడుస్తున్నా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదిలాఉండగా.. శుక్రవారం మరో 400కు పైగా విమాన సర్వీసులను ఇండిగో రద్దు చేసింది. ఇందులో సగానికి పైగా ఒక్క దిల్లీ విమానాశ్రయంలోనే రద్దవడం గమనార్హం. దిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి వెళ్లే అన్ని ఇండిగో దేశీయ సర్వీసులు రద్దయ్యాయి. ఈ అర్ధరాత్రి వరకు దేశీయ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌పోర్టు ప్రకటించింది. సాధారణంగా ఈ విమానాశ్రయం నుంచి రోజుకు 230కి పైగా ఇండిగో విమానాలు బయల్దేరుతాయి. ఇక, బెంగళూరులో 100కి పైగా.. హైదరాబాద్ విమానాశ్రయంలో 90కి పైగా విమాన సర్వీసులను ఎయిర్‌లైన్ రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దేశంలో ఇతర ప్రధాన ఎయిర్‌పోర్టుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సర్వీసులు రద్దవడంతో ప్రయాణికులు గంటలతరబడి విమానాశ్రయాల్లోనే ఉండిపోవాల్సి వస్తోంది.

**ఆహారం, నీరు లేక..** చాలా విమానాశ్రయాల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇండిగో కౌంటర్లు ఖాళీగా ఉన్నాయని, ఎయిర్‌లైన్ సిబ్బంది తమను పట్టించుకోవడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఆహారం, నీరు కూడా ఇవ్వట్లేదని వాపోతు న్నారు. మరోవైపు, తమ లగేజీలను తీసుకునేందుకు 12 గంటలకు పైగా సమయం పడుతోందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎయిర్‌పోర్టు లాంజ్‌లో సరైన చోటు లేక.. చాలామంది నేలపైనే నిద్రించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ఇండిగో షేర్లు ఢమాల్..** ఈ పరిణామాల వేళ స్టాక్ మార్కెట్లలో ఇండిగో షేర్లు పతనమవుతున్నాయి. గత ఐదు సెషన్లలో 9 శాతానికి పైగా కుంగాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో ఉదయం 10.20 గంటల ప్రాంతంలో ఇండిగో షేరు ధర 2.16 శాతం తగ్గి రూ.5,319 వద్ద కొనసాగుతోంది.

ఈ నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు దిగిన ఇండిగో.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)ను ఆశ్రయించింది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ నిబంధనల నుంచి ఎయిర్‌బస్ ఏ320 విమానాలకు మినహాయింపు కల్పించాలని ఎయిర్‌లైన్ కోరింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10 వరకు ఈ ఉపశమనం ఇవ్వాలని ఇండిగో కోరినట్లు డీజీసీఏ ఓ ప్రకటనలో వెల్లడించింది.

అయితే, దీనిపై డీజీసీఏ తన నిర్ణయాన్ని ప్రకటించలేదు. మరోవైపు విమానాల ఆలస్యం, రద్దుపై ఇండిగో సంస్థ స్పందించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 10 నాటికి ఇండిగో విమానాలన్నీ సాధారణ స్థాయికి చేరుకోలేవని అధికారులు చెబుతున్నారు. ఈనెల 8 నుంచి విమానాలను తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఈ అసౌకర్యానికి గానూ ప్రయాణికులకు ఎయిర్‌లైన్ క్షమాపణలు తెలియజేసింది.

# వారు మాతోనే ఉన్నారు.. మావోయిస్టుల సంచలన ప్రకటన

విజయవాడ, డిసెంబరు5 : మావోయిస్టులు సంచలన ప్రకటన చేశారు. మావోయిస్టు అగ్రనేత వికల్ప్ పేరుతో ఓ లేఖను ఇవాళ(శుక్రవారం) విడుదల చేశారు. ఈ లేఖలో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. మావోయిస్టు కీలక నేతలు దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి తమతోనే ఉన్నారని స్పష్టం చేశారు. తాము పోలీసులకు లొంగిపోవడానికి ఎలాంటి ఒప్పందం కుదుర్చుకోలేదని క్లారిటీ ఇచ్చారు. మావోయిస్టు అగ్రనేత హిడ్మా సమాచారాన్ని దేవ్‌జీ చెప్పారనేది అవాస్తవమని తెలిపారు. హిడ్మా హత్యకు నలుగురు వ్యక్తులే కారణమని మండిపడ్డారు. కోసాల్ అనే వ్యక్తి హిడ్మా హత్యకు ప్రధాన కారణమని చెప్పుకొచ్చారు. విజయవాడకు చెందిన కలప వ్యాపారి, ఫర్నిచర్ వ్యాపారి, మరో కాంట్రాక్టర్ హిడ్మా హత్యకు కారకులని తెలిపారు. అక్టోబరు 27వ తేదీన చికిత్స కోసం కలప వ్యాపారి ద్వారా హిడ్మా విజయవాడకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం హిడ్మాను పోలీసులు పట్టుకుని ఎన్‌కౌంటర్ చేశారని ఆరోపించారు. ఆ సమాచారాన్ని పోలీసులకు చేరవేయడంతోనే 13 మందిని పట్టుకొని హత్య చేశారని విమర్శించారు. హత్యను కప్పిపుచ్చేందుకు మారేడుమల్లి రంపచోడవరం ఎన్‌కౌంటర్ల కట్టుకథ అల్లారని ధ్వజమెత్తారు. హిడ్మా హత్య ఏపీ పోలీసులు చేసిన ఆపరేషన్ కాదని... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషన్ ఇదని ఆరోపించారు. హిడ్మా ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని మావోయిస్టు అగ్రనేత వికల్ప్ పేర్కొన్నారు.




కాగా, మావోయిస్టుల చర్యలను అడ్డుకునేందుకు కేంద్రప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. మావోయస్టుల చర్యలను భద్రత బలగాలు ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే భద్రత బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఆపరేషన్ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే ఏపీలోని మారేడుమిల్లిలో భద్రత బలగాలు ఇటీవల మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేశాయి.

ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు కీలక నేతలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఎన్‌కౌంటర్‌ను మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది.

# భక్తులకు అలర్ట్.. టీటీడీ మరో కీలక నిర్ణయం

తిరుమల, డిసెంబరు5 : తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వస్తున్నారు. శ్రీవారి దర్శనానికి సుమారుగా 15 గంటల సమయం పడుతోంది.

భక్తుల రద్దీ, పర్వ దినాల నేపథ్యంలో డిసెంబరు, జనవరిలో పలు రోజులు వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేసింది. ఈ మేరకు టీటీడీ ఇవాళ(శుక్రవారం) ఓ ప్రకటన విడుదల చేసింది. డిసెంబరు 23వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో డిసెంబరు 29, 30వ తేదీల నుంచి జనవరి 8వ తేదీ వరకు వీఐపీ బ్రేక్ దర్శనాలను నిలిపివేసింది. అలాగే జనవరి 25వ తేదీన రథసప్తమి దృష్ట్యా ప్రోటోకాల్ ప్రముకులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ రోజుల్లో వీఐపీ




బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖల స్వీకరణ రద్దు చేసినట్లు టీటీడీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని సూచించింది.

## హీట్ పెంచిన రష్మిక.. అదిరిపోయే లుక్స్ లో..

ప్రముఖ హీరోయిన్ రష్మిక మందన్న గత కొంతకాలంగా వరుస సినిమాలతో మంచి విజయాలను అందుకుంటున్న విషయం తెలిసిందే. అలా స్టార్ హీరోయిన్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. అయితే కొంతమంది ఆకతాయిలు మాత్రం చాలా అసభ్య కరంగా సోషల్ మీడియాలో ఈమె ఫోటోలను తీర్చిదిద్ది.. ఆ ఫోటోలు షేర్ చేయడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది రష్మిక. ముఖ్యంగా అధునాతన టెక్నాలజీ అయిన ఏఐ ను తప్పుదోవ పట్టిస్తూ రష్మిక బికినీ వేసుకున్నట్టు ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి.. ఆమెను మరింత ఇబ్బందులకు గురి చేశారు. ఇకపోతే దీనిపై ఇటీవల స్పం దించిన రష్మిక మందన్న కూడా ఏఐ వాడకంపై మండిపడింది. మనుషుల్లాగా ప్రవర్తించండి అంటూ ఆకతాయిలను హెచ్చరించింది. ఇకపోతే ఇప్పుడు తన ఉనికిని చాటుకుంటూ ఒక మ్యాగజైన్ కోసం ఇచ్చిన ఫోజులకి ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. విషయంలోకి వెళ్తే.. హాలీవుడ్ రిపోర్టర్ అనే మ్యాగజైన్ కవర్ పేజీ కోసం చాలా హుందాగా ట్రెండీ లుక్ లో ఫోటోలకు ఫోజులిచ్చి అందరి దృష్టిని ఆకట్టుకుంది రష్మిక. వైట్ షర్టు, బ్లాక్ కోట్ ధరించిన ఈమె.. దీనికి కాంబినేషన్లో బ్లాక్ కలర్ షాట్ ధరించింది. గం బూట్స్ తో తన మేకోవర్ ను ఫుల్ ఫిల్ చేసుకుంది రష్మిక. తర్వాత మరికొన్ని ఫోటోలను షేర్ చేసింది. మొత్తానికైతే ఈ మ్యాగజైన్ కోసం రష్మిక ఇచ్చిన లుక్స్ కి అభిమానులు



కూడా హీటెక్కిపోతున్నారు. ప్రస్తుతం రష్మికకు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రష్మిక పర్సనల్ విషయానికి వస్తే.. ప్రముఖ హీరో విజయ్ దేవరకొండతో గీతాగోవిందం సినిమా సమయంలోనే పరిచయం ఏర్పడగా.. అప్పటి నుంచే ఇద్దరు ప్రేమలో ఉన్నారనే వార్తలు వినిపించాయి. దీనికి తోడు వీరిద్దరి కాంబినేషన్లో డియర్ కామ్రేడ్ సినిమా కూడా వచ్చింది. ఇక ఇప్పటినుంచి ఇద్దరు చట్టాపట్టాలేసుకొని తిరుగుతూ ఎన్నోసార్లు కెమెరా కంటపడ్డారు. అంతేకాదు పలు ఈవెంట్లకి కలిసి హాజరవుతూ అందరిని ఆశ్చర్యపరిచారు. పైగా పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ క్లారిటీ ఇవ్వలేదు. దీనికి తోడు ఇటీవల రహస్యంగా నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. ఇకపోతే తమ నిశ్చితార్థం పై రష్మిక ఓపెన్ అయ్యింది కానీ విజయ్ దేవరకొండ మాత్రం స్పందించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా ఫిబ్రవరిలో వివాహం చేసుకోబోతున్నారు అంటూ వార్తలు రాగా.. దీనిపై కూడా రష్మిక స్పందించింది. దీనిపై రష్మిక మాట్లాడుతూ.." నేను వివాహాన్ని తిరస్కరించడానికి లేదా ధ్రువీకరించడానికి ఇష్టపడడం లేదు. ఎందుకంటే దాని గురించి ఎప్పు డు మాట్లాడాలో అప్పుడే మాట్లాడుతాను. ప్రతిదానికి సమయం వస్తుం ది. ఆ సమయం వచ్చినప్పుడు ఆ విషయాలపై స్పందిస్తాను. అప్పటివ రకు నేనేం చెప్పను " అంటూ పెళ్లి వార్తలపై తనదైన శైలిలో కామెంట్ చేసింది రష్మిక. దీంతో వీరిద్దరి పెళ్లి వార్తలపై ఎటువంటి స్పష్టత రాకపోవడంతో అభిమానులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు .మరొకవైపు వీరిద్దరి పెళ్లి పనులు అప్పుడే మొదలయ్యాయి అనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

## మమితా మరో సాయి పల్లవి అవ్వాలంటే..?

కొంతమంది హీరోయిన్స్ కి స్టార్ రేంజ్ వచ్చినా అది వాళ్ల గ్లామర్ తోనే అని తెలుస్తుంది. గ్లామర్ షోతో అలరించే భామలు కొందరైతే కేవలం తమ అభినయంతో మెప్పించే వారు ఇంకొంతమంది ఉంటారు. అలాంటి వారిలో మలయాళ భామ మమితా బైజు కూడా వస్తుంది. మమితా బైజు మలయాళ పరిశ్రమలో ఏడేళ్ల నుంచి సినిమా లు చేస్తుంది. ఐతే ప్రతి సినిమాలో మమితా తన టాలెంట్ తో అలరిస్తూ వస్తుంది. ప్రేమలు సినిమాతో ఆమె సౌత్ ఆడియన్స్ అందరికీ బాగా దగ్గరైంది. ప్రేమలు సినిమా తెలుగు ఆడియన్స్ కు కూడా బాగా నచ్చేసింది. అందుకే ఆమెను తెలుగు ప్రేక్షకులు కూడా ఇష్టపడుతున్నారు.

**ప్రదీప్ రంగనాథన్ తో డ్యూడ్..** ఐతే తెలుగులోనే కాదు తమిళంలో కూడా మమితాకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఆల్రెడీ అమ్మడు అక్కడ సినిమాలు చేస్తుంది. దళపతి విజయ్ జన నాయగన్ తో సినిమా చేస్తున్న మమితా లేటెస్ట్ గా ప్రదీప్ రంగనాథన్ తో డ్యూడ్ లో ఆకట్టుకుంది. డ్యూడ్ సినిమాలో ఆమె రోల్ చూసిన ఆడియన్స్ మరోసారి మమితా ప్రేమలో పడిపోతున్నారు. ప్రతి పాత్ర కథ




విన్నప్పుడు ఎలా ఉన్నా తన అభినయంతో మెస్మరైజ్ చేస్తుంది మమితా బైజు. అందుకే ఆమెను సహజ నటిగా పొగిడేస్తున్నారు ఆడియన్స్. ఇక కొందరైతే మమితాను సాయి పల్లవితో పోల్చేస్తున్నారు. సాయి పల్లవి కూడా అంతే కేవలం పాత్ర ప్రాధాన్యత ఉంది అనిపిస్తే చాలు అది ఎలాంటి సినిమా అయినా చేస్తుంది. ఐతే సాయి పల్లవి తన కెరీర్ లో చాలా ప్రయోగాలు చేసింది. కానీ మమితా ఇప్పుడే కెరీర్ మొదలు పెట్టింది కాబట్టి ఆమెకు ఇంకా అలాంటి ఛాన్స్ లు రాలేదు. కచ్చితంగా సౌత్ ఆడియన్స్ మమితా మీద చూపిస్తున్న ప్రేమ చూస్తుంటే సాయి పల్లవి తర్వాత ఆమె అనిపించేలా క్రేజ్ తెచ్చుకుంటుంది.

**అభినయంతో ఆడియన్స్ ని మెప్పిస్తూ..** మమితా కూడా ఆడియన్స్ లో తనపై ఉన్న నమ్మకాన్ని తగ్గించకూడదని ఫిక్స్ అయ్యింది. గ్లామర్ షో చేయడం వల్ల సినిమా ఛాన్స్ లు వస్తాయేమో కానీ ఒక ఐదారు సినిమాల తర్వాత బోర్ కొట్టేస్తారు. కానీ అభినయంతో ఆడియన్స్ ని మెప్పిస్తూ.. సినిమా సినిమాకు.. ప్రతి పాత్రలో కొత్తగా కనిపిస్తే మాత్రం వాళ్లకి ఎక్కువ కెరీర్ ఉంటుంది. సో మమితాకు కచ్చితంగా మలయాళం మాత్రమే కాదు మిగతా సౌత్ భాషల్లో కూడా మంచి ప్రేక్షకాదరణ లభిస్తుందని చెపడంలో సందేహం లేదు.

తెలుగులో వెంకీ అట్లూరి సూర్య సినిమాలో మమితా హీరోయిన్ గా సెలెక్ట్ అయ్యింది. ఆ సినిమాతో మరోసారి తెలుగు, తమిళ ప్రేక్షకులను అలరించనుంది అమ్మడు.




## సైక్ సిద్దార్థ్ స్టఫ్ ఓకే.. కానీ..?




దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతూ హీరోగా ప్రయత్నించి ఫ్రెండ్ రోల్స్ చేస్తూ విలన్ గా కూడా ట్రై చేసి సిల్వర్ స్క్రీన్ కాదు స్మాల్ స్క్రీన్ బెటర్ అని అక్కడ తన టాలెంట్ చూపించి.. రియాలిటీ షో హోస్ట్ గా.. క్రికెట్ కామెంట్రీ హోస్ట్ గా ఇలా తనలో ఉన్న టాలెంట్ అంతా చూపిస్తూ వస్తున్నాడు నందు. కానీ ఎంత కష్టపడినా అతనికి రావాల్సిన గుర్తింపు మాత్రం రావట్లేదని చెప్పొచ్చు. ఎప్పుడో శివ నాగేశ్వర రావు డైరెక్షన్ లో తెరకెక్కిన ఫోటో సినిమాతో పరిచయమయ్యాడు నందు .

**ట్రైలర్ లో నందు యాక్టింగ్..** 2006 నుంచి 2025 వరకు అతని చేయని ప్రయత్నం లేదు. ఐతే ఈమధ్య స్మాల్ స్క్రీన్ హోస్ట్ గా ప్రేక్షకులను మెప్పిస్తున్న నందు లేటెస్ట్ గా తన సొంత నిర్మాణంలో సైక్ సిద్ధార్థ్ అనే సినిమా చేశాడు. లీడ్ యాక్టర్ గా తనే నటిస్తూ నిర్మించిన సైక్ సిద్ధార్థ్ సినిమాను వరుణ్ రెడ్డి డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా డిసెంబర్ 12న రిలీజ్ లాక్ చేశారు. సినిమా ట్రైలర్ రీసెంట్ గా రిలీజై ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేసింది. సైక్ సిద్ధార్థ్ ప్రేమతో పాటు తన జీవితంలో ఒక ఉన్నంత లక్ష్యం పెట్టుకుని కలలు కంటున్న అతని జీవితం ఎలా మారింది అన్నదే సినిమా పాయింట్. సినిమా ట్రైలర్ లో నందు యాక్టింగ్ చూస్తే నెక్స్ట్ లెవెల్ అనిపిస్తుంది. సైక్ సిద్ధార్థ్ క్యారెక్టరైజేషన్ డిఫరెంట్ గా ఉంది. సినిమాలో కావాల్సినంత బోల్డ్ స్టఫ్ ఉందని తెలుస్తుంది. యూత్ ఆడియన్స్ కి కావాల్సిన కంటెంట్ అంతా ఉంది కాబట్టి ఈ సైక్ సిద్ధార్థ్ ని వాళ్లు ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి.

**ఈ సినిమాతో ప్రూవ్ చేసుకోవాలని..** స్వతహాగా తన కెరీర్ తాను ప్లాన్ చేసుకుంటూ ఒక్కో మెట్టు ఎక్కుతూ వచ్చాడు నందు. ఇప్పటివరకు సరైన బ్రేక్ అయితే రాలేదు. సైక్ సిద్ధార్థ్ మీద అతని టైం ని మాత్రమే కాదు నిర్మాతగా తన డబ్బు కూడా పెట్టాడు.

సో ఈ సినిమాతో నందు తనేంటో ప్రూవ్ చేసుకోవాలని గట్టిగా ఫిక్స్ అయ్యాడు. ఐతే సైక్ సిద్ధార్థ్ ట్రైలర్ ఇంప్రెసివ్ గా ఉన్నా కొన్ని సీన్స్ అర్జున్ రెడ్డి ఇంకా రీసెంట్ గా వచ్చిన కొన్ని సినిమాలను గుర్తు చేస్తున్నాయి. మరి ఈ సైక్ ఆ సినిమాల కన్నా డిఫరెంట్.. ఇది వేరే లెవెల్ అని ప్రూవ్ చేస్తే మాత్రం నందు సక్సెస్ అయినట్టే లెక్క. డిసెంబర్ 12న రిలీజ్ అవుతున్న ఈ సినిమాపై నందు మాత్రం చాలా హోప్స్ పెట్టుకున్నాడు. ఎలాగు ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది కాబట్టి సినిమాని గట్టిగా ప్రమోట్ చేసే ప్లాన్ లో ఉన్నాడు నందు. సో యూత్ ఆడియన్స్ ని ఎట్రాక్ట్ చేయగలిగితే మాత్రం సైక్ సిద్ధార్థ్ గట్టేక్కే ఛాన్స్ ఉంటుంది.

## మాస్ ఫ్యాన్స్ కి ఫీస్ట్.. కరుప్పు నుంచీ సాంగ్ రిలీజ్!



తమిళ నటుడు సూర్య రెట్రో మూవీ తర్వాత ఆర్జే బాలాజీ డైరెక్షన్లో కరుప్పు అనే మూవీతో మన ముందుకు రాబోతున్నారు. సూర్య నటించిన 45వ సినిమాగా తెరకెక్కుతున్న కరుప్పు మూవీ విడుదల తేదీ గురించి నిర్మాతలు ఇప్పటివరకు అఫీషియల్ గా వెల్లడించకపోయినప్పటికీ తాజాగా దీపావళి పండుగ సందర్భంగా కరుప్పు మూవీ నుండి మొదటి పాటను రిలీజ్ చేశారు.. తాజాగా "గాడ్ మోడ్" అనే పాటను రిలీజ్ చేశారు.నాలుగు నిమిషాల నిడివి గల ఈ ట్రాక్ సూర్య రోల్ ని పూర్తిగా గాడ్ మోడ్ లో చూపిస్తుంది. తమిళ జానపద మతంలో ఎక్కువగా పూజించబడే పవర్ ఫుల్ దేవుడు అయినటువంటి కరుప్పు స్వామి మానవ స్వరూపంగా ఈ పాటను ప్రదర్శించారు. తప్పు చేసిన వారికి ఈ దేవుడి పర్యవేక్షణలో స్థానం లేదు అని ఈ పాట చెబుతుంది.. ఇక ఈ పాట కోరస్ లో హీరో సూర్యను కరుప్పు స్వామి అని పిలుస్తారు.. అతని రాక ఎంతోమందికి చిరునవ్వులు తెప్పిస్తుందని, ఎంతోమంది ప్రజల హృదయాలను ప్రశాంత పరుస్తుందని ఈ పాట ద్వారా తెలిపారు.. తాజాగా విడుదలైన సూర్య కరుప్పు మూవీలోని పాట ఎంతోమంది అభిమానులను ఉత్సాహపరు స్తుంది..అలా తాజాగా విడుదలైన కరుప్పు సినిమాలోని గాడ్ మోడ్ పాటకి ఆయన అభిమానులు సోషల్ మీడియాలో ఆసక్తికర మైన పోస్టులు పెడుతున్నారు. ఆర్జె బాలాజీ డైరెక్షన్లో తెరకెక్కుతున్న కరుప్పు మూవీకి సంబంధించిన టీజర్ ని జూన్ ప్రారంభంలో నిర్మాతలు రిలీజ్ చేశారు. ఈ టీజర్ లో సూర్య బ్లాక్ కలర్ షర్ట్ , వైట్ కలర్ ధోతి ధరించి పవర్ ప్యాక్డ్ అవతారంలో కనిపించారు. అలాగే ఈ టీజర్ లో సూర్య న్యాయవాదిగా కోట్ ధరించినట్లు కూడా చూపించారు. ఇప్పటికే రెండు సినిమాలలో న్యాయవాది పాత్రలో మెరిసిన సూర్య ముచ్చటగా మూడోసారి కూడా కరుప్పు మూవీలో న్యాయవాది పాత్రలో కనిపించబోతున్నట్టు టీజర్ ద్వారా అర్థమైంది. ఈ సినిమాని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్ పై ఎస్.ఆర్. ప్రభు, ఎస్.ఆర్.ప్రకాష్ బాబు లు నిర్మిస్తున్నారు.ఇక ఈ మూవీలో సూర్య సరసన త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే యోగి బాబు, స్వతిక, శివదా,ఇంద్రన్స్, సుప్రీత్ రెడ్డిలు కీ రోల్స్ పోషిస్తున్నారు.ఈ సినిమాకి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నారు. అలా రెట్రో మూవీ ఫ్లాప్ తర్వాత సూర్య కరుప్పు మూవీతో మనల్ని అలరించబోతున్నారు. ఈ సినిమానే కాకుండా సూర్య , వెంకీ అట్లూరి డైరెక్షన్లో ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న సూర్య 46 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్న మూవీలో కూడా నటిస్తున్నారు.

ఈ సినిమాలో హీరోయిన్ గా మమితా బైజు నటించ గా.. రవీనా టాండన్, రాధిక శరత్ కుమార్ లు కీ రోల్స్ పోషిస్తు న్నారు. ఈ సినిమా షూటింగ్ కూడా శరవేగంగా జరుగుతుంది.

## ఇతరుల జీవితాలతో ఆడుకోవడం అలవాటు - రకుల్

ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తెలుగులో వెంకటాద్రి ఎక్స్ప్రెస్ అనే సినిమాతో మంచి ప్రేక్షకాదరణ పొందిన ఈయన.. ఆ తర్వాత పలువురు స్టార్ హీరోలకు జోడిగా నటించి, తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఆ తర్వాత కాలంలో ఈమె నటించిన చిత్రాలు డిజాస్టర్ గా నిలవడంతో అవకాశాలు తగ్గుముఖం పడ్డాయి. దీనికి తోడు మన్మధుడు 2 చిత్రంలో తండ్రి వయసున్న హీరో పక్కన హీరోయిన్ గా నటించడమే కాకుండా బోల్డ్ సన్నివేశాలలో నటించి అందరి చేత విమర్శలు కూడా ఎదుర్కొంది. దాంతో సౌత్ లో అవకాశాలు తగ్గడంతో బాలీవుడ్ కు వెళ్ళిపోయింది. అక్కడే అడపాదడపా సినిమాలలో చేస్తూనే.. ప్రముఖ నటుడు, బాలీవుడ్ నిర్మాత అయిన జాకీ భగ్నానీనీ ప్రేమించి మరీ పెళ్లి చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. వివాహం అనంతరం తన భర్త గురించి వచ్చిన రూమర్స్ పై స్పందించింది. ముఖ్యంగా సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను సృష్టిస్తూ ఇతరుల జీవితాలతో ఆడుకోవడం అలవాటైపోయింది అంటూ ట్రోలర్స్ పై రూమర్స్ క్రియేట్ చేసే వారిపై మండిపడింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో



వస్తున్న రూమర్స్ పై స్పందిస్తూ.. ఇండస్ట్రీలో ఒడిదుడుకులు సహజమని చెప్పిన రకుల్ ప్రీత్ సింగ్.. దివాలా తీసారని, కంపెనీ మూసేశారనే వార్తలపై స్పందించింది. ఆమె మాట్లాడుతూ.. "క్లిక్స్ కోసం ఏమైనా రాసే సంస్కృతికి ప్రజలు అలవాటు పడ్డారు. వాస్తవానికి తప్పుడు వార్తలకు చాలా వ్యత్యాసం ఉంది. నిజానిజాలు నాకు అన్నీ తెలుసు కాబట్టి నేను వాటిని పట్టించుకోలేదు. ముఖ్యంగా చిత్ర పరిశ్రమలో భాగమైనప్పుడు కొన్ని విషయాల గురించి మౌనంగా ఉండటమే మంచిది. సమయం వచ్చినప్పుడు అసలు నిజం ఏమిటి అన్నది ప్రజలకే తెలుస్తుంది. జాకీ భగ్నానీ పై వార్తలు వచ్చినప్పుడు అతడు ఎన్ని సవాళ్లు ఎదుర్కొన్నాడో నాకు మాత్రమే తెలుసు. కంపెనీ మూసేసారని రాశారు. అయితే ఆయన నిర్మాతగా వ్యవహరించిన మూడు సినిమాలు విజయం వరించలేదు అన్నమాట వాస్తవమే. కానీ కంపెనీ మూసివేయలేదు. ఆర్థికంగా నష్టపోయాం. ఇండస్ట్రీలో ప్రతి నిర్మాతకి కూడా నష్టం జరుగుతుంది. ఒకానొక సమయంలో అమితాబ్ బచ్చన్ కూడా ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నాడు. ఎదుగుతున్న సమయంలో ఇది ఒక దశ. అన్నింటిని అధిగమించినప్పుడే మనం సక్సెస్ సాధిస్తాము. ముఖ్యంగా ఇతరుల జీవితాలతో ఆడుకోవడం కొంతమందికి అలవాటైపోయింది. అందుకే నిజానిజాలు తెలుసుకోకుండా ఎదుటివారి మనోభావాలను అర్థం చేసుకోకుండా తప్పుడు కథనాలను ప్రచురితం చేస్తున్నారు" అంటూ మండిపడింది రకుల్ ప్రీత్ సింగ్. ఇకపోతే అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రలో నటించిన 'బడే మియా చోటే మియా' సినిమా డిజాస్టర్ గా మిగిలినప్పుడు ఈ వార్తలు వెలువడ్డాయి. ఏది ఏమైనా భారీ తారాగణంతో వచ్చిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడం వల్లే రకుల్ భర్త పై ఈ రూమర్స్ వినిపించాయి.

## నేను మహిళగా మారిన రోజు అది: ప్రియాంక చోప్రా

గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఏం చేసినా అది ప్రత్యేకంగా ఉంటుంది. భర్త, పిల్లలు, కుటుంబంతో విదేశీ బీచ్ లలో చిలౌట్ చేస్తున్నా లేదా రెడ్ కార్పెట్ ఈవెంట్లలో క్యాట్ వాక్ లు చేసినా, న్యూయార్క్ వీధుల్లో అప్రయత్నంగా షికార్లు చేసినా.. ప్రతిసారీ సందర్భానికి తగ్గట్టుగా తన లుక్‌తో మైమరిపిస్తుంది. అంతర్జాతీయ రెడ్ కార్పెట్ ఈవెంట్లలో పీసీ ఫ్యాషన్ సెన్స్ పరంగా విఫలం కాలేదు. పీసీ లుక్ సెన్స్, ధరించిన ఆభరణాల గురించి విస్తృతంగా చర్చ సాగుతుంది. ముఖ్యంగా ప్రియాంక చోప్రా ఆభరణాల ఎంపికలు అందరి దృష్టిని ఆకర్షిస్తుంటాయి. లగ్జరీ జ్యువెలరీ బ్రాండ్ బల్గారి గ్లోబల్ అంబాసిడర్‌గా ఉన్న ప్రియాంక చోప్రా ఆభరణాలతో వ్యక్తిగత సంబంధం గురించి తాజాగా మాట్లాడింది. తాజా ఇంటర్వ్యూలో పీసీ తనను తాను మహిళగా ఆవిష్కరించుకున్న సందర్భం గురించి మాట్లాడింది. ప్రియాంక చోప్రా తన పారితోషికం అందుకున్న తర్వాత,



మొదటగా రెండు క్యారెట్ల వజ్రాన్ని కొనుగోలు చేసానని తెలిపింది. అది కూడా తన మొదటి సినిమాకి అందిన పారితోషికాన్ని దాచుకుని ఖర్చు చేసిందట. నా వజ్రాలను నేను కొనుగోలు చేయడం అంటే నేను ఒక మహిళగా మారినట్టేనని నా తల్లి (మధు చోప్రా) చెప్పారని ప్రియాంక చోప్రా తెలిపింది. నేను కొనుగోలు చేసిన మొదటి ముఖ్యమైన ఆభరణం రెండు క్యారెట్ల వజ్రం. ఇది నా కెరీర్ ఆరంభంలో .. నా మొదటి సంతకం నుంచి దాచుకున్న డబ్బు.. అని వెల్లడించింది.రెడ్ కార్పెట్ ఈవెంట్స్, సినిమా ప్రీమియర్ల కోసం ఆభరణాల ఎంపికకు వేరే ఏదైనా విధానం ఉందా? అని ప్రశ్నిస్తే... ధరించాలనుకున్న ఆభరణం ఎలాంటిదో ఎంపిక చేసుకున్న దుస్తులు నిర్ణయిస్తాయని వెల్లడించింది. 2019 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో తెల్లటి టల్లే గౌనుతో అద్భుతమైన చోపార్డ్ డైమండ్ నెక్లెస్, చెవిపోగులను ధరించింది.

అది ఆ సంవత్సరం అత్యంత చర్చనీయాంశమైన లుక్స్‌లో ఒకటిగా మారింది. 2017 మెట్ గాలా ఈవెంట్ కోసం రాల్ఫ్ లారెన్ ట్రెంచ్ గౌను ధరించింది. 2023 మెట్ గాలాలో అరుదైన 11.16-క్యారెట్ పియర్-ఆకారపు నీలిరంగు వజ్రం, లగున బ్లూను కలిగి ఉన్న అద్భుతమైన బల్గారి నెక్లెస్ లను ధరించింది. ప్రియాంక ఫ్యాషన్ అండ్ ట్రెండ్స్ ని అనుకరించడంలో సుదీర్ఘ అనుభవం కలిగిన ఫ్యాషనిస్టా. అందాల రాణిగా యువతరం మనసుల్లో నిలిచి ఉండటానికి ఇది కూడా ఒక ప్రధాన కారణం.

Printed,Published and Owned by : K.MANJULATHA / EDITOR : BEERAM TEJOMURTHY PRINTED AT : SREE SESHA SAI ENTERPRISES,plot no-19,ida,balanagar PUBLISHED AT PLOT NO-128 B, gajularamaram, shapurnagar, suraram, medchal district, ts-500055. RNI NO - TELTEL/2017/73751. CELL NO : 9912188899. EMAIL : sakshithanews@gmail.com